

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 281 | పేజీలు 14 | వెల 4/- | శనివారం 27 సెప్టెంబర్ 2025





# 15 నెలల్లో 4.7 లక్షల ఉద్యోగాలు

## - అభివృద్ధికి నడక కాదు పరుగు: సీఎం చంద్రబాబు

- ఉద్యోగ కల్పనలో చరిత్ర సృష్టిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం
- 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం
- ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో వేగవంతమైన అవకాశాలు
- లాజిస్టిక్స్ రూట్‌మ్యాప్‌తో పెట్టుబడుల పల్లకిలా ఏపీ
- మల్టీ మోడల్ లాజిస్టిక్స్, డ్రై పోర్టులు, రవాణా విస్తరణ
- నేషనల్ హైవేలు.. దేశంలో రెండోస్థానంలో ఏపీ
- నూతన పోర్టులు, ఎయిర్‌పోర్టులతో ఏపీకి గ్లోబల్ కనెక్టివిటీ
- గూగుల్, టీసీఎస్, యాక్సెంచర్‌తో విశాఖకు బిలియన్ డాలర్ బూస్ట్
- వికసిత్ భారత్ - విజన్ స్వర్ణాంధ్ర
- యువత కోసం నాలెడ్జ్ హబ్, లాజిస్టిక్స్ యూనివర్సిటీ
- ఉద్యోగాలు ఇస్తే అడ్డుకుంటున్న వ్యతిరేక శక్తులు
- పర్యాటక రంగానికి పారిశ్రామిక హెూదా.. ఉద్యోగావకాశాలకు బూస్ట్
- ఒక్కో కుటుంబానికీ ఓ పారిశ్రామికవేత్త లక్ష్యం
- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగం

*"ఉద్యోగాల వెల్లువ, పెట్టుబడుల పరవళ్లు, అభివృద్ధికి వేగం - కూటమి ప్రభుత్వం మొదటి 15 నెలల్లో ఆంధ్రప్రదేశ్‌ను జాబ్స్ హబ్‌గా, ఇండస్ట్రీస్ డెస్టినేషన్‌గా మార్చేసింది! 4.7 లక్షల ఉద్యోగాలు, రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు, లాజిస్టిక్స్ నుంచి లైఫ్ సైన్సెస్ వరకు విస్తరించిన ప్రగతి పథం - ఇదే చంద్రబాబు మార్క్ గవర్నెన్స్. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, హైవేలు, రైల్వేలు.. ప్రతీ దిశలో సమగ్ర అభివృద్ధితో ఏపీకి కొత్త శకం తీసుకొస్తున్న అభివృద్ధి యాత్రకు అసెంబ్లీలో సీఎం చంద్రబాబు శభాష్ సింహావాహనంగా మారారు!"*



# పెట్టుబడులకు పునాది.. అభివృద్ధికి అంకితం

**- విశాఖ వేదికగా సీఐఐ భాగస్వామ్య సదస్సు**

- సీఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖ వేదిక
- నవంబర్ 14, 15న విశాఖలో ప్రతిష్ఠాత్మక సదస్సు
- పెట్టుబడుల కోసం పటిష్ఠ ప్రణాళికలు: లోకేష్ సమీక్ష
- అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు తుదిదశలో
- అంతర్జాతీయ రోడ్ షోలతో పెట్టుబడుల దిశగా అడుగులు
- సదస్సు అధికార వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్




# అమరావతిలో ప్రపంచ స్థాయి న్యాయ విశ్వవిద్యాలయం!

- 2025-26 నుంచి అడ్మిషన్లు ప్రారంభం
- 55 ఎకరాల్లో అంతర్జాతీయ లీగల్ యూనివర్సిటీ
- పీజీ, పీహెచ్.డి వరకు న్యాయ పరిశోధనకు ప్రాధాన్యం
- ప్రైవేటు యూనివర్సిటీలకు మార్గం సుగమం చేసే సవరణ బిల్లు
- అర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్లు కూడా ఏర్పాటు
- నవంబర్ 26న బాలల అసెంబ్లీ నిర్వహణకు సభ ఆమోదం
- శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి నారా లోకేష్



# 15 నెలల్లో 4.7 లక్షల ఉద్యోగాలు

## - అభివృద్ధికి నడక కాదు పరుగు: సీఎం చంద్రబాబు

- ఉద్యోగ కల్పనలో చరిత్ర సృష్టిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం
- 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం
- ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో వేగవంతమైన అవకాశాలు
- లాజిస్టిక్స్ రూట్‌మ్యాప్‌తో పెట్టుబడుల పల్లకిలా ఏపీ
- మల్టీ మోడల్ లాజిస్టిక్స్, డ్రై పోర్టులు, రవాణా విస్తరణ
- నేషనల్ హైవేలు.. దేశంలో రెండోస్థానంలో ఏపీ
- నూతన పోర్టులు, ఎయిర్‌పోర్టులతో ఏపీకి గ్లోబల్ కనెక్టివిటీ
- గూగుల్, టీసీఎస్, యాక్సెంచర్‌తో విశాఖకు బిలియన్ డాలర్ బూస్ట్
- వికసిత్ భారత్ - విజన్ స్వర్ణాంధ్ర
- యువత కోసం నాలెడ్జీ హబ్, లాజిస్టిక్స్ యూనివర్సిటీ
- ఉద్యోగాలు ఇస్తే అడ్డుకుంటున్న వ్యతిరేక శక్తులు
- పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా.. ఉద్యోగావకాశాలకు బూస్ట్
- ఒక్కో కుటుంబానికీ ఓ పారిశ్రామికవేత్త లక్ష్యం
- ఉద్యోగాలు, పెట్టుబడులు, లాజిస్టిక్స్‌పై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రసంగం



**అమరావతి, సెప్టెంబర్ 26(ఎల్లో సింగం):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలలలోనే 4.7 లక్షల ఉద్యోగాలు, ?6.23 లక్షల కోట్ల పెట్టుబడులు, లాజిస్టిక్స్, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రోడ్డు, రైలు మార్గాల్లో విస్తృత అభివృద్ధి పనులతో ఆంధ్రప్రదేశ్‌ను జాబ్స్ హబ్‌గా, ఇండస్ట్రియల్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే ప్రగతిపథంలోకి తీసుకొచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారు. యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి పెట్టుబడులు, ప్రజలకు మౌలిక వసతులు అనే మూడు కీలక అక్షాలతోనే అభివృద్ధిని ఊపందించామని స్పష్టంచేశారు. శుక్రవారం అసెంబ్లీలో లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కల్పించిన ఉద్యోగాల వివరాలతోపాటు... మౌలిక వసతుల కల్పన... లాజిస్టిక్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలను సీఎం వివరించారు. “మెగా డీఎస్సీ ద్వారా 15941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో మొత్తంగా కలిపి 9093, పోలీస్ శాఖలో 6100 మందికి ఉద్యోగాలు కల్పించాం. స్కిల్ డెవలప్మెంట్ -జాబ్ మేళాల ద్వారా 92,149 మందికి ఉద్యోగాలు వచ్చాయి. వర్క్ ఫ్రం హోంద్వారా 5500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. ప్రయివేట్ రంగంలో మొత్తంగా 3,48,891 మందికి ఉద్యోగాలను ప్రైవేట్ సెక్టారులో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ఐటీ, ఎంఎంస్ఎంఈలు, పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో కల్పించాం. తాము కల్పించిన ఉద్యోగాల వివరాలను పూర్తిగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతాం. ఎవరు ఎక్కడ ఎప్పుడు ఉద్యోగం పొందారు, ఏ జాబ్ చేస్తున్నారు? అనే సమస్త వివరాలను పోర్టల్ ద్వారా వెల్లడిస్తాం. గత పాలకులు ఐదేళ్లకాలంలో కేవలం 13 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే 10 రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాలు జరిగాయి. తద్వారా రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 6.29 లక్షలమందికి ఉద్యోగాలు వస్తాయి. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే గత ప్రభుత్వం సాధించిన దానికంటే మూడురెట్లు ఎక్కువ పెట్టుబడులు సాధించాం. 125 ప్రాజెక్టుల్లో రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ, భారత్ పెట్రోలియం, ఎల్జీ, ఐబీఎం, టీసీఎస్, గూగుల్, ఎన్టీపీసీ, రిలయన్స్‌లాంటి ప్రతిష్టాత్మ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి” అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

### లాజిస్టిక్స్ అభివృద్ధి కోసం బ్లూ ప్రింట్

“లాజిస్టిక్స్ రంగం గురించి గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో మాట్లాడలేదు. భవిష్యత్తులో లాజిస్టిక్స్ కల్పనతో ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణాలాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలి. భారత్ దేశంలో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లుగా ఉంది. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతం. రవాణా రంగంలో రహదారి ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉంది. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. ఇది ఉత్పత్తి దారులకు, వినియోగదారులకూ ప్రయోజనం చేకూరుస్తుంది. వస్తు రవాణాకు తూర్పు కోస్తాతీరంలోవున్న ఏపీ ఓ కీలక ప్రాంతం. లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ ఎకో సిస్టంలో రైలు, రోడ్డు, జల రవాణాతోపాటు పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారింది. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరులాంటివి రవాణా చేసేందుకు ఆస్కారముంది. మల్టీమోడల్ ట్రాన్స్ పోర్టు సిస్టం ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువవుతుంది. ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు కూడా పెద్దఎత్తున వస్తున్నాయి. లాజిస్టిక్స్ ఎకో సిస్టంలో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పని చేస్తాం” అని ముఖ్యమంత్రి ప్రకటించారు.


### గుంతలు పూడ్చాం... జాతీయ రహదారులు అభివృద్ధి చేశాం

“గత ప్రభుత్వ హయాంలో గుంతలుపడిన రోడ్లకు అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాం. పోర్టులను అనుసంధానించేలా రహదారులను అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. దేశంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానించేందుకు చేపట్టిన గోల్డెన్ క్వాడ్రిలేటరల్ దేశానికే మణిహారంగా నిలిచింది. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో 14,966 కిలోమీటర్ల రహదారులను రూ.4500 కోట్లతో త్వరలోనే చేపడతాం. జాతీయ రహదారులు రూ.1.50 లక్షల కోట్ల ప్రాజెక్టులు రాష్ట్రంలో జరుగుతున్నాయి. జాతీయ రహదారుల విషయంలో దేశంలో రెండోస్థానంలో ఏపీ ఉంది. రాష్ట్రంలో ప్రతీ 1000 చదరపు కిలోమీటర్లకు 53 కిలోమీటర్ల మేర జాతీయ తహదారులు ఉన్నాయి. ప్రతీ లక్షమందికి 17 కిలోమీటర్ల జాతీయ రహదారులు రాష్ట్రంలో ఉన్నాయి. హైస్పీడ్ రోడ్ కారిడార్ ప్రాజెక్టులు రాష్ట్రాభివృద్ధిని మరోస్థాయికి తీసుకెళ్తాయి. హైదరాబాద్- అమరావతి- చెన్నై- బెంగుళూరు నగరాలను కలుపుతూ ఎలివేటెడ్ హైస్పీడ్ కారిడార్ (బుల్లెట్ ట్రైన్) ప్రాజెక్టు రానుంది. విశాఖ రైల్వే జోన్ ప్రాజెక్టును కూడా కూటమి ప్రభుత్వం వచ్చాకే భూమి ఇచ్చి ప్రారంభింపచేశాం. దీనికి ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియచేస్తున్నా. గత ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టు పట్టించి ఇబ్బందులు తెచ్చింది. నేషనల్ హైవేలు, రైల్వే స్టేషన్ల ప్రాజెక్టులపై స్థానిక ప్రజాప్రతినిధులు కూడా శ్రద్ధ పెట్టాలి. అవి మనవి కావని అశ్రద్ద చేయొద్దు. వీటివల్ల స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయి. రూ.2.5 లక్షల కోట్లమేర లాజిస్టిక్స్‌పై ఖర్చు పెట్టేందుకు అవకాశం ఏర్పడుతుంది” అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### వచ్చే ఏడాదికి కొత్త పోర్టులు, ఎయిర్ పోర్టులు సిద్ధం

“1053 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతంలో ఒక మేజర్ పోర్టు ప్రస్తుతం ఉంది. 5 ఆపరేషనల్ నాన్ మేజర్ పోర్టులు రాష్ట్రంలో ఉన్నాయి. 4 గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు నిర్మాణంలో ఉన్నాయి. ప్రస్తుతం 182 మిలియన్ టన్నుల కార్గోను మన పోర్టులు హ్యాండిల్ చేస్తున్నాయి. కొత్తగా అందుబాటులోకి వచ్చే 4 పోర్టులు మరో 100 మిలియన్ టన్నుల కార్గోను రవాణా చేసేందుకు ఆస్కారముంది. దుగరాజపట్నం వద్ద షిప్ బిల్డింగ్ సెంటర్ రాబోతోంది. మూలపేట, రామాయపట్నం, మచిలీపట్నం పోర్టులు వచ్చే ఏడాదినాటికి అందుబాటులోకి వస్తాయి. అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా పెద్దఎత్తున కార్గో రవాణాకు ఆస్కారం ఉంది. కాకినాడ, ఏలూరు కాల్వలను అనుసంధానిస్తే అంతర్గత జలరవాణా మార్గాలు అందుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 6 ఆపరేషనల్ ఎయిర్ పోర్టులున్నాయి. గత ప్రభుత్వం భోగాపురం ఎయిర్ పోర్టును పక్కన పెట్టేసి ప్రాజెక్టును వదిలేసింది. 2026 ఆగస్టునాటికి భోగాపురం ఎయిర్ పోర్టు ఆపరేషనల్ ఎయిర్‌పోర్టుగా మారుతుంది. అక్కడే మెయింటెనెన్స్, రిపేర్,

2వ పేజీ తరువాయి..




**Total Employment Opportunities realized since June 2024**

| Mode | Employment realized since June 2024 |
|---|---|
| Mega DSC | 15,941 |
| Govt Departments | 9,093 |
| Police Constabulary | 6,100 |
| Skill Development Interventions / Job Fairs | 92,149 |
| Employment in Private Companies across Industries, Food Processing, Tourism, IT Projects, MSMEs, NREDCAP, etc | 3,48,891 |
| Work From Home* | 5,500 |
| Total Realized | 4,71,574 |

# 15 నెలల్లో 4.7 లక్షల ఉద్యోగాలు

## - అభివృద్ధికి నడక కాదు పరుగు: సీఎం చంద్రబాబు

2వ పేజీ తరువాయి..

ఓవర్ హాలింగ్ కేంద్రం కూడా వస్తుంది. తద్వారా ఉత్తరాంధ్రకు పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఎయిర్ పోర్టు నెట్వర్క్‌ను విస్తరించటం ద్వారా లాజిస్టిక్స్ కనెక్టివిటీని పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అమరావతి ఎయిర్ పోర్టు నిర్మిస్తాం. అలాగే రాష్ట్రంలో కుప్పం, దగదర్తి, ఒంగోలు, తుని, శ్రీకాకుళంలోనూ ఎయిర్‌పోర్టులు రానున్నాయి. రాష్ట్రంలో సరకు నిల్వల కోసం గోదాములు, కోల్డ్ స్టోరేజీలు, మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుపై బ్లూప్రింట్ తయారు చేస్తున్నాం. ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్, వేర్ హౌసింగ్ ఇలా వేర్వేరు మౌలిక సదుపాయాలను కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తాం. లాజిస్టిక్స్ అంశంలో ప్రతిష్టాత్మక మెర్స్ అండ్ మార్స్క్ సంస్థ ఏపీకి సహకారం అందించేందుకు ముందుకొచ్చింది. ప్రస్తుతం 3 లక్షలమంది ఎలాంటి శిక్షణ లేకుండానే లాజిస్టిక్స్ రంగంలో పనిచేస్తున్నారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం. అలాగే లాజిస్టిక్స్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను కేటాయించేందుకు కూడా కేంద్రం అంగీకరించింది. ఏవియేషన్ రంగంలోనూ ఒక యూనివర్సిటీని విశాఖలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. ఏరో స్పేస్, డిఫెన్స్, ఆటోమొబైల్, ఎనర్జీ, అగ్రో ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, ఐటీ లైఫ్ సైన్సెస్ తదితర రంగాలపై దృష్టి కేంద్రీకరించాం" అని చంద్రబాబు వెల్లడించారు.

### ఉద్యోగాలిస్తుంటే అడ్డుకుంటున్నారు

"ఆటోమొబైల్ రంగంలో కియాలాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఏపీలో కార్లు ఉత్పత్తి చేస్తోంది. 2014 –19 మధ్య కియా కార్లను ఉత్పత్తి చేయటంతోపాటు ఓ మోడల్ టౌన్‌షిప్‌ను కూడా అభివృద్ధి చేసింది. ఇసుజు, హీరోమోటార్స్‌లాంటి సంస్థలు టీడీపీ హయాంలోనే ఏపీకి వచ్చాయి. గత పాలకులు కియా మోటార్స్ అనుబంధ పరిశ్రమలు ఏపీకి వస్తే... వాటిని వేధించి పెట్టుబడులు పెట్టకుండా ఇతర రాష్ట్రాలకు పారిపోయేలా చేశారు. జాకీ సంస్థను రాష్ట్రం నుంచి తరిమేశారు. 2019–24 మధ్య పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వాతావరణం లేకుండా పోయింది. పీపీఏలు రద్దు చేశారు. గత ప్రభుత్వ వైఖరితో దేశ ప్రతిష్ట దెబ్బతింది. ఇదే విషయాన్ని నాడు కేంద్ర ప్రభుత్వం కూడా చెప్పింది. పీపీఏల రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్రం చెప్పినా... నాటి పాలకులు వినలేదు. విద్యుత్ వినియోగించుకోకపోయినా ఆ కంపెనీలకు ఉత్తి పుణ్యాన చెల్లించాల్సి వచ్చింది. ప్రజాధనం దుర్వినియోగమైంది. సింగపూర్ వాళ్లనూ ఇబ్బంది పెట్టారు. ఏపీ బ్రాండ్ దెబ్బతింది. ఏపీపై నమ్మకం పోయేలా గత పాలకులు వ్యవహరించారు. ఇక యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నా.. అదేవిధంగా అడ్డుకునే ప్రయత్నం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మందికి ఉద్యోగాలిస్తూ నియామక ఉత్తర్వులు ఇచ్చాం. మెగా డీఎస్సీని ఆపడానికి 150 పిటీషన్లను వేసి అడ్డంకులు సృష్టించారు. మొత్తం పారదర్శకంగా నియామకాలు జరిగాయి. ఇప్పటికి 14సార్లు డీఎస్సీ నిర్వహించాం. ప్రతీ మూడు నెలలకు ఓసారి ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన జాబ్‌మేళాల ద్వారా ఉద్యోగాలు యువత పొందుతున్నారు. ఇప్పటి వరకూ 1304 జాబ్ మేళాలు జరిగాయి. ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీల్లో చదువుకున్న వారికి 94 శాతంమందికి ప్లేస్మెంట్లు దక్కాయి. రాష్ట్రంలో 3.5 కోట్లమందికి నైపుణ్యాలపై అధ్యయనం చేస్తున్నాం. స్కిల్ డెవల్మెంట్ కార్పోరేషన్ ద్వారా జాబ్‌మేళాలు నిర్వహించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు దీనిపై శ్రద్ధ పెట్టాలి. నాలెడ్జి ఎకానమీ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుంది" అని సీఎం చంద్రబాబు ఉద్బోధించారు.

### పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంచాం

"ఇప్పుడు మళ్లీ ఏపీపై విశ్వాసాన్ని పెంపోందించే ప్రయత్నం చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తోపాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నాం. పెట్టుబడులు పెట్టాక అది రాష్ట్ర ప్రాజెక్టుగా భావించి త్వరితగతిన అనుమతులిచ్చి వేగంగా ఉత్పత్తి ప్రారంభించేలా చేస్తున్నాం. వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర లక్ష్యంగా విజన్ రూపొందించాం. 2.4 ట్రిలియన్ ఎకానమీ, 450 బిలియన్ ఎగుమతులు, తలసరి ఆదాయంలాంటి లక్ష్యాలను పెట్టుకున్నాం. అలాగే వందశాతం అక్షరాస్యత, 95 శాతం నైపుణ్యం కలిగిన మానవ వనరులను సాధించటంలాంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తున్నాం. వివిధ రంగాల్లో పెట్టుబడులకు అనుగుణంగా పాలసీలు తెచ్చాం. అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేస్తున్నాం. పరిశ్రమలు వస్తే నీరు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. అందుకే నీటిభద్రత విషయంపైనా దృష్టి పెట్టాం. ఈ లక్ష్యాల సాధనకు ఏం చేయాలన్న దానిపైనా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం. ప్రొడెక్టు పర్ఫెక్షన్ నుంచి సర్క్యులర్ ఎకానమీ వరకూ వివిధరంగాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాం" అని చంద్రబాబు ఉద్ఘాటించారు.


### ఇకపై విశాఖ నాలెడ్జ్ సిటీ


"విశాఖలో రూ.1కి భూమి ఇస్తామంటే కొందరు వ్యతిరేకించారు. ఏడాదిలోనే టాప్ రేటెడ్ కంపెనీలు వస్తున్నాయి. 6 బిలియన్ డాలర్ల వ్యయంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. టీసీఎస్, యాక్సెంచర్, కాగ్నిజెంట్‌లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు వస్తున్నాయి. పోర్టు సిటీ, స్టీల్ సిటీనుంచి నాలెడ్జ్ ఎకానమీ సిటీగా విశాఖ రూపురేఖలు మారబోతున్నాయి. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ కారిడార్లలో ఆయా రంగాలకు చెందిన పెట్టుబడులు రాబోతున్నాయి. టూరిజానికి పారిశ్రామిక హోదానిచ్చి ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. ఎక్కువమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా విధానం రూపోందించాం. కారావాన్, హోంస్టేల ద్వారా పర్యాటకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50వేల హోటల్ రూముల నిర్మాణం చేపట్టేలా చర్యలు చేపట్టాం. దసరా అంటే కలకత్తా, మైసూరులాంటి పట్టణాలు మాత్రమే గుర్తుకు వచ్చేవి. ఇప్పుడు ఆ నగరాల సరసన విజయవాడను చేర్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రివర్ టూరిజం, ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, డెస్టినేషన్ వెడ్డింగ్‌లను ఏర్పాటు చేయబోతున్నాం. ఎకో టూరిజంతోపాటు బీచ్ టూరిజం, టెంట్ సిటీల కోసం ప్రత్యేక ప్రాజెక్టులు చేపట్టాం. రాష్ట్రంలో 100 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను అభివృద్ధి చేస్తున్నాం. 21 ప్రసిద్ధ ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. శ్రీశైలం దేవస్థానానికి త్వరలోనే ప్రధాని మోదీ రాబోతున్నారు. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. 2029–30నాటికి 160 గిగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యంగా పని చేస్తున్నాం. ఈ రంగాల్లో పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించేందుకు మంత్రుల కమిటీని నియమించాం. స్ట్రాటజిక్ క్లస్టర్ల ద్వారా వివిధ రంగాల పరిశ్రమల్ని ఆకట్టుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా"మని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### కుటుంబానికో పారిశ్రామికవేత్త

"క్వాంటం వ్యాలీ అమరావతి 2026 జనవరినాటికి సిద్ధమవుతుంది. వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లను ఎగుమతి చేసే స్థితికి ఏపీ వస్తుంది. రాష్ట్రంలో 3 సెంట్రల్ యూనివర్సిటీలు, 20 అటానమస్, 255 ఇంజనీరింగ్ కాలేజీలు రాష్ట్రంలో ఉన్నాయి. ఏపీని ఓ నాలెడ్జి హబ్‌గా... ఫ్యూచర్ ఎకానమీకి కేంద్రంగా తయారు చేసుకుంటున్నాం. గవర్నెన్సు 4.0 స్టేట్ డేటా లేక్‌తో ప్రభుత్వ విభాగాలను అనుసంధానించి పౌరసేవలను సులభంగా అందేలా చేస్తున్నాం. 734 సర్వీసులు వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. వీటితోపాటు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా కొత్త ఆవిష్కరణలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం. వన్ ఫ్యామిలి, వన్ ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంగా పనిచేస్తున్నాం. వీటన్నిటితో హెల్దీ, వెల్దీ హ్యాపీ ఏపీని ఆవిష్కరిస్తాం. ఏడాదిలో మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతోంది. సంస్కరణల్ని, అవకాశాల్ని వినియోగించుకుని... సంపద సృష్టించాం. మంచి పబ్లిక్ పాలసీ వస్తే కోట్లాది జీవితాలు మారతాయి. యువ ఎమ్మెల్యేలు ఈ అంశాలను అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా పాలసీలు రూపోందించడంలో భాగస్వాములు కావాలి" అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

















# అమరావతిలో ప్రపంచ స్థాయి న్యాయ విశ్వవిద్యాలయం!

- 2025-26 నుంచి అడ్మిషన్లు ప్రారంభం
- 55 ఎకరాల్లో అంతర్జాతీయ లీగల్ యూనివర్సిటీ
- పీజీ, పీహెచ్.డి వరకు న్యాయ పరిశోధనకు ప్రాధాన్యం
- ప్రైవేటు యూనివర్సిటీలకు మార్గం సుగమం చేసే సవరణ బిల్లు
- ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్లు కూడా ఏర్పాటు
- నవంబర్ 26న బాలల అసెంబ్లీ నిర్వహణకు సభ ఆమోదం
- శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి నారా లోకేష్



**అమరావతి, సెప్టెంబర్ 26(ఎల్లో సింగం) :**
రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగతంగా తీసుకుని ఎపికి IIULER మంజూరు చేయించారు. శాసనసభ తరపున గవర్నర్‌కి ధన్యావాదాలు. ఈ యూనివర్సిటీని అమరావతిలో ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. దీనికి అనుబంధంగా అసోసియేట్ ఇనిస్టిట్యూషన్స్ (ఆర్బిట్రేషన్ సెంటర్, మీడియేషన్, కన్సల్టేషన్ సెంటర్ ఫర్ కంటిన్యూయింగ్ లీగల్ ఎడ్యుకేషన్, జ్యుడీషియల్ ట్రైనింగ్ సెంటర్) ఏర్పాటు చేయాలని నిర్ణయించామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి (IIULER), ఎపి ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపన, సవరణ బిల్లులను మంత్రి నారా లోకేష్ సభలో ప్రవేశపెట్టగా, ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఇందులో అడ్మిషన్లను కూడా 2025-26 లో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో 20శాతం రాష్ట్రంలోనే స్థానికులకే ఇవ్వాలని బిల్లులో పొందుపర్చాం. కేవలం లీగల్ ఎడ్యుకేషన్ మాత్రమే కాకుండా పిజి, పిహెచ్ డి వంటి పరిశోధనలకు కేంద్రంగా ఈ విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దాలన్నది తమ లక్ష్యమని మంత్రి లోకేష్ తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 1986లో నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ బెంగుళూరులో ఏర్పాటుచేశారు. అది భారతదేశానికి మోడల్ లా యూనివర్సిటీగా తయారైంది. 1993లో చీఫ్ జస్టిస్ కాన్ఫరెన్స్ లో అన్ని రాష్ట్రాల్లో లా యూనివర్సిటీలు ఏర్పాటుచేయాలని తీర్మానించారు. న్యాయ పరిశోధనకు మనదేశంలో మోడల్ లీగల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ ఏర్పాటుచేయాలన్న లక్ష్యంతో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ను ఏర్పాటుచేశారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యాన ఇప్పటికే గోవాలో IIULER ఏర్పాటుచేసింది. ఈ బోర్డులో సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిలు సభ్యులుగా ఉంటారని మంత్రి తెలిపారు. ఈ యూనివర్సిటీకి అమరావతిలో 55ఎకరాలను చదరపు మీటర్ రూపాయి లీజు చొప్పున కేటాయించాం. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ యూనివర్సిటీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేస్తారు. ఇందులో రాష్ట్ర కోటా 20శాతం ఉంటుంది. అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రానికి వచ్చినపుడు పెద్దఎత్తున ప్రోత్సహించాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై ఉంది. అందుకు అద్భుతమైన ఉదాహరణ ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ISB). మహారాష్ట్ర, తమిళనాడుకు వెళ్లాల్సిన ఐఎస్ బిని చంద్రబాబునాయుడు పోటీపడి ఆనాడు హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. దానివల్ల హైదరాబాద్‌లో ఆ ప్రాంత రూపురేఖలు మారాయి. అక్కడ విద్యనభ్యసించిన అన్ని సామాజిక వర్గాల వారు ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉన్నతస్థానాల్లో ఉన్నారు. రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఎపిలో ప్రతిష్టాత్మక సంస్థలను రప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి లోకేష్ చెప్పారు.

### గ్లోబల్ యూనివర్సిటీల రప్పించడానికే సవరణబిల్లు

ఎపి ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపన, సవరణ బిల్లులను మంత్రి నారా లోకేష్ సభలో ప్రవేశపెడుతూ... విశ్వవిద్యాలయాల్లో హైక్వాలిటీ ఎడ్యుకేషన్, రీసెర్చి ఓరియంటెడ్, ఇండస్ట్రీ రిలవెంట్ హయ్యర్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా 11-1-2016లో ఆనాటి ప్రభుత్వం ప్రైవేటు యూనవర్సిటీ యాక్టను తీసుకువచ్చింది. ఇందులో భాగంగా గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ విశ్వవిద్యాలయాలను ఏర్పాటుకు అనుమతించాలని నిర్ణయించారు. దీనిద్వారా రాష్ట్రంలో 14ప్రైవేటు యూనివర్సిటీలు వచ్చాయి. యాక్ట్ 40, 2023ని గత వైసిపి ప్రభుత్వం అనాలోచితంగా టాప్ -100 గ్లోబల్ వర్సిటీలతో కంపల్సరీ జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీ ఉంటేనే అనుమతించాలని నిబంధన విధించింది. యుజిసి 2022లో న్యాక్ 3.0లో కనీసం 3 గ్యాడ్యుయేట్ బ్యాచ్ లు, ఎన్ ఐఆర్ఎఫ్ టాప్ -100 ఉంటేనే జాయింట్ డిగ్రీలు ఇవ్వగలుగుతారని యుజిసి చెప్పింది. న్యాక్ అర్హత సాధించడానికి గ్రీన్ ఫీల్డ్ యూనివర్సిటీలకు కనీసం ఆరు సంవత్సరాలు పడుతుంది. గత ప్రభుత్వం విధించిన నిబంధన వల్ల ఎపికి ప్రైవేటు యూనివర్సిటీలు రాలేదు, పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. ఇతర రాష్ట్రాలతో పోటీపడి ప్రపంచంలో ఉన్న విశ్వవిద్యాలయాలను ఎపికి రప్పించాలన్న ఉద్దేశంతో జాయింట్ సర్టిఫికేషన్ నిబంధనను తొలగించాలని నిర్ణయం తీసుకున్నాం. గ్లోబల్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా ఎపిలో పెద్దఎత్తున ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించాల్నదే మా లక్ష్యం. దీనివల్ల మెరుగైన పరిశోధనలు జరగడమేకగాక స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. మన ప్రాంతంలో వచ్చే పరిశ్రమలకు అనుగుణంగా ప్రత్యేకమైన కరిక్యులమ్ తేవడానికి దీనిద్వారా అవకాశమేర్పడుతుంది. గ్లోబల్ బెంచ్ మార్క్‌కు అనుగుణంగా ఎన్ రోల్ మెంట్ రేషియో పెంచడానికి ఆస్కారమేర్పడుతుంది, ప్రైవేటు వర్సిటీల వల్ల మెరుగైన అవకాశాలు లభిస్తాయి, సింగపూర్ లో స్పోర్ట్స్ యూనివర్సిటీని పరిశీలించాం, ఇప్పుడు సబ్జెక్ట్ స్పెసిఫిక్ యూనివర్సిటీలు కూడా వస్తున్నాయని మంత్రి లోకేష్ చెప్పారు.

### మెగా డిఎస్సీ నిర్వహణ గర్వకారణం

అదోని నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు అక్కడ ప్రజలు పనులకోసం వలసవెళ్లడం చూశాను. ఒకేరోజు వలసవెళ్లి 140వాహనాలు గమనించారు. ఆలూరు, మంత్రాలయం, ఆదోనిలో నీళ్లకోసం బిందెలు మోసుకెళ్లడం చూశాను. ప్రతి ఇంటికి కుళాయి ఇవ్వాలన్నది అక్కడినుంచి వచ్చిన ఆలోచనే. అక్షరాస్యత, ఎన్ రోల్ మెంట్, విద్యకు సంబంధించిన అంశాల్లో కర్నూలు జిల్లా వెనుకబడి ఉంది. ప్రభుత్వ విద్యను అక్కడ బలోపేతం చేయాలని, రిక్రూట్ మెంట్ చేయాలని అధికారులకు చెప్పాను. కర్నూలు జిల్లాపై ఎక్కువ శ్రద్ధ పెట్టాం. డిఎస్సీలో ఎక్కువ పోస్టులను కర్నూలు జిల్లాకే ఇచ్చాం. యువగళంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రజాప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకుంటామని మంత్రి లోకేష్ చెప్పారు. ఎలాంటి ఆరోపణలకు తావీయకుండా స్పోర్ట్స్ కోటాతో సహా అన్ని రిజ్వర్వేషన్లు డిఎస్సీలో అమలుచేశాం. విద్యాప్రమాణాల మెరుగుదలకు కమిట్ మెంట్ తో పనిచేస్తాం, ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ప్రతిఏటా డిఎస్సీ నిర్వహిస్తాం. మెగా డిఎస్సీ నిర్వహణ కూటమి ప్రభుత్వానికి గర్వకారణమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం రోజున బాలల అసెంబ్లీ నిర్వహణకు మంత్రి లోకేష్ ప్రతిపాదించగా, శాసనసభ ఆమోదం తెలిపింది. మంత్రి లోకేష్ మాట్లాడుతూ...గత సమావేశాల్లో బాలల అసెంబ్లీ నిర్వహణని ప్రతిపాదించా. చట్టసభల నిర్వహణపై పిల్లలకు అవగాహన ఏర్పడుతుంది. అప్పుడే సమాజంలో మనం ఆశిస్తున్న మార్పు వస్తుంది. కేవలం హక్కులేకాదు, బాధ్యతలు కూడా ఉంటాయని బాలలకు తెలుస్తాయని అన్నారు.



## పెట్టుబడులకు పునాది.. అభివృద్ధికి అంకితం

### *- విశాఖ వేదికగా సీఐఐ భాగస్వామ్య సదస్సు*

- సీఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖ వేదిక
- నవంబర్ 14, 15న విశాఖలో ప్రతిష్టాత్మక సదస్సు
- పెట్టుబడుల కోసం పటిష్ఠ ప్రణాళికలు: లోకేష్ సమీక్ష
- అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు తుదిదశలో
- అంతర్జాతీయ రోడ్ షోలతో పెట్టుబడుల దిశగా అడుగులు
- సదస్సు అధికార వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్

**ఉండవల్లి, సెప్టెంబర్ 26(ఎల్లో సింగం) :**
విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఐఐ 30వ భాగస్వామ్య సదస్సు విజయవంతానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు జరగకుండా పటిష్ట ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.

సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్ల పర్యవేక్షణకు సంబంధించిన వివిధ కమిటీల ఉన్నతాధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రివర్గ ఉపసంఘం శుక్రవారం విస్తృత సమీక్ష నిర్వహించింది. మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఛైర్మన్ హోదాలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూల వాతావరణం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను వివరించడంతో పాటు వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్లస్టర్ విధానంలో పెట్టుబడులను ఆకర్షించాల్సిన అవసరం ఉంది. ఒక్క జూమ్ కాల్ ద్వారా ఆర్సెల్లర్ మిట్టల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ ఏపీకి వచ్చింది. రాష్ట్రంలో ఇప్పటివరకు సాధించిన పెట్టుబడులు, తీసుకువచ్చిన ప్రతిష్టాత్మక సంస్థల గురించి వివరించాలన్నారు. కార్యక్రమం అజెండాతో పాటు వేదిక రూపకల్పన, నమూనాపై సమీక్షలో చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రివర్గ ఉపసంఘం పలు సూచనలు చేసింది. అక్టోబర్ నెలలో వివిధ దేశాల్లో చేపట్టనున్న రోడ్ షోల గురించి అధికారులు వివరించారు. ఆహ్వానాలు, ప్రోటోకాల్, వసతి, రవాణా, భద్రత, నగర సుందరీకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, మీడియా, ప్రచారానికి సంబంధించిన ఏర్పాట్లను ఆయా కమిటీల ఉన్నతాధికారులు వివరించారు. ఈ సందర్భంగా భాగస్వామ్య సదస్సు-2025 అధికార వెబ్ సైట్‌ను మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్‌లకు సొంత భవనాలు కొత్త కోర్సులతో నూతన దిశ!

- వచ్చే ఏడాది నుంచి ఆధునిక కోర్సుల ప్రవేశం
- 10 కళాశాలలకు భవన నిర్మాణ ప్రణాళిక: లోకేష్
- కన్వెన్షనల్ కోర్సులకు డిమాండ్ లేదు, రీడిజైన్ అవసరం
- కోనసీమలో పాలిటెక్నిక్ స్థాపనపై చర్చ
- శాసనసభలో మంత్రి లోకేష్

**అమరావతి, సెప్టెంబర్ 26(ఎల్లో సింగం)**
రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు సొంత భవనాలు లేవు, 2 పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించి కూటమి ప్రభుత్వం వచ్చాక భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మిగిలిన వాటిలో అయిదింటికి (చోడవరం, పొన్నూరు, బేతంచర్ల, మైదుకూరు, గుంతకల్లు), భూములు కేటాయించాం, మరో మూడింటికి (మచిలీపట్నం, కెఆర్ పురం, అనపర్తి)లకు భూములు కేటాయించాల్సి ఉంది. కేంద్రప్రభుత్వంతో చర్చించి రాష్ట్రప్రభుత్వం, ఎంపి లాడ్స్, సిఎస్ఆర్ నిధులను అనుసంధానించి సొంత భవనాల నిర్మాణం పూర్తిచేస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్రంలో ప్రైవేటు భవనాల్లో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ కళాశాలలకు సొంత భవనాలు నిర్మించే ప్రతిపాదనలపై అసెంబ్లీ సమావేశాల ఏడోరోజు ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు పుట్టా సుధాకర్ యాదవ్, అయితాబత్తుల ఆనందరావు, మద్దిపాటి వెంకటరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిచ్చారు. బి.మఠం నవోదయ స్కూలును తాత్కాలిక భవనాల్లో ప్రారంభించే విషయమై కేంద్ర మంత్రితో మాట్లాడతాం. కోనసీమ హయ్యర్ ఎడ్యుకేషన్ లో వెనుకబడి ఉంది. అందుకే అక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేశాం, త్వరలోనే పూర్తిచేస్తాం. కోనసీమలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసే అంశంపై చర్చిస్తాం. పాలిటెక్నిక్ లలో అడ్మిషన్లు 70శాతంగా ఉన్నాయి. కన్వెన్షనల్ కోర్సులకు ఎవరూ రావడం లేదు. కోర్సులను రీడిజైన్ చేయాల్సి ఉంది. మార్కెట్ లింక్, ఓరియంటెడ్ కోర్సులను తీసుకురావాల్సి ఉంది. వచ్చే అకడమిక్ ఇయర్ లో లేటెస్ట్ కోర్సులను తీసుకువచ్చి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి లోకేష్ చెప్పారు.

పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ...మైదుకూరు పాలిటెక్నిక్ కళాశాలలో 540మంది కెపాసిటీ ఉండగా, 120మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు. ఇక్కడ నూరుశాతం టీచింగ్ స్టాఫ్ ఉన్నారు. సొంత భవనం ఏర్పాటుచేస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. అదేవిధంగా బ్రహ్మంగారిమఠం మండలంలో నవోదయ స్కూలు మంజూరైంది. అక్కడ ఖాళీగా ఉన్న భవనంలో ఈ సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభిస్తే విద్యార్థులు చదువుకోవడానికి అవకాశమేర్పడుతుందని అన్నారు. అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ... అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అయిదు అసెంబ్లీ నియోజకవర్గాలు కోనసీమ దీవిలో ఉన్నాయి. ఇందులో 3 అసెంబ్లీలు పక్కపక్కనే ఎస్సీ నియోజకవర్గాలు. ఇక్కడ ప్రభుత్వ పాలిటెక్నిక్ లేకపోవడం వల్ల విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేకపోతున్నారు. ఓఎన్ జిసి, గెయిల్, రిలయన్స్ కంపెనీల కార్యకలాపాలు కొనసాగుతున్నారు. విద్యాపరంగా మాది వెనుకబడిన జిల్లా. మొన్ననే డిగ్రీ కళాశాల ఇచ్చారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కూడా మంజూరు చేస్తే యువతకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ... 2024-25లో పాలిటెక్నిక్ కళాశాలల్లో 94శాతం సక్సెస్ రేటు ఉంది. ఇంత మంచి ఫలితాలు వస్తున్న పాలిటెక్నిక్ కళాశాలల్లో అడ్మిషన్లు అనుకున్న స్థాయిలో ఉండటం లేదు. అడ్మిషన్లు పెంచగలిగితే విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని దుర్గమ్మను కోరాను

## మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి

**- దసరా ఉత్సవాలలో భాగంగా మహాలక్ష్మి దేవి అవతారాన్ని దర్శించుకున్న మంత్రి అచ్చెన్న**

**- ఆప్యాయంగా ప్రజలను పలకరించి, సౌకర్యాల గురించి వాకబు చేసిన మంత్రి**





అమరావతి, (ఎల్లో సింగం)

దసరా ఉత్సవాలలో భాగంగా ఇంద్రకీలాద్రిపై మహాలక్ష్మి అవతారంలో వెలసిన దుర్గమ్మను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు మంత్రి అచ్చెన్నాయుడు ని ఆశీర్వదించారు. ఆలయ ఈవో శీనా నాయక్ అమ్మవారి ఫొటో ను మంత్రికి అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ దసరా మహోత్సవాలు ప్రజలందరికీ శక్తి, శాంతి, ఐశ్వర్యం ప్రసాదించే పవిత్ర వేళ. మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబు పగలు-రాత్రి శ్రమిస్తున్నారు. ఆయన దూరదృష్టి, సుసంపన్నమైన రాష్ట్ర ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబు పగలు-రాత్రి శ్రమిస్తున్నారు. ఆయన దూరదృష్టి, సుసంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి పునాది వేస్తోంది. విద్య, వైద్య, వ్యవసాయ, పరిశ్రమ రంగాలలోనే కాకుండా ప్రతి పేద కుటుంబానికి వెలుగులు నింపే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు అని అన్నారు.అలాగే, ప్రజలు సుఖశాంతులతో జీవించాలనే ఆకాంక్షతో సీఎం చంద్రబాబు తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ఒక పథకం కాదు, అది ప్రజాసేవకు ప్రతిరూపం. ఇలాంటి నాయకత్వం ఉండటం రాష్ట్రానికి దైవకృపతో సమానం అని పేర్కొన్నారు. దసరా శక్తి పండుగ. దుర్మార్గం పై సత్యం గెలిచిన శుభసందేశాన్ని అందరికీ గుర్తు చేసే ఈ పర్వదినంలో, మనమంతా ఐక్యంగా ఉండి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుదాం అని పిలుపునిచ్చారు.

**సౌకర్యాలపై ఆరా**

నవరాత్రుల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూ లైన్స్, మంచి నీరు సదుపాయాలు, ప్రసాదాలు అందుచేత, మరిన్ని సదుపాయాలను మంత్రి పరిశీలించారు. భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ ఏ ప్రాంతం నుండి వచ్చారో అడిగి తెలుసుకుని, సౌకర్యాలు ఎలా ఉన్నాయంటూ అందరిని అడిగారు. ఇబ్బంది లేకుండా వసతులు ఉన్నాయంటూ ప్రజలు సమాధానం చెప్పారు. ఆనందంగా అమ్మవారిని దర్శించుకుని, దూరప్రాంతాల వారు జాగర్తగా నివాసాలకు చేరుకోవాలని సూచించారు.

# యోగా కోసం ప్రత్యేక పరిషత్

## విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతిలో ప్రచార కేంద్రాలు

అమరావతి:(ఎల్లో సింగం)

రాష్ట్రంలో యోగ ప్రచార పరిషత్ (ఏపీవైపీపీ) ఏర్పాటుకాబోతుంది యోగా, ప్రకృతి వైద్యం, పరిశోధనలు ప్రోత్సహించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలకు ఉపక్రమించింది. దీని ఏర్పాటుకు సుమారు రూ. 10 కోట్ల వరకు వ్యయమవుతుందని అంచనా వేశారు పరిషత్ ఏర్పాటుకు అనుగుణంగా రాష్ట్రంలో విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతి కేంద్రాలుగా ప్రచార కేంద్రాలు ఏర్పాటవుతాయి. పరిషత్ చైర్మన్ గా వైద్యారోగ్య శాఖా మంత్రి వ్యవహరిస్తారు. ఇందులో పలువురు నిష్ణాతులు సభ్యులుగా ఉంటారు. యోగా, ప్రకృతి వైద్యం, ప్రజారోగ్యం రంగాలకు చెందిన నిపుణులతో విడిగా ప్యానల్ల కమిటీలు ఏర్పాటవుతాయి.

**విస్తృత ప్రయోజనాలే లక్ష్యంగా...**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ లోని యోగాధ్యయన పరిషత్ ను ఏపీ పునర్వ్యస్థీకరణ చట్టం-2014లోని పదో షెడ్యూలులో చేర్చారు. పర్యవసానంగా, భౌగోళికంగా హైదరాబాదులో ఉన్న 4 యూనిట్లు తెలంగాణ రాష్ట్ర పరిధిలోకి వెళ్లాయి. దీంతో రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యం, పరిశోధనల్ని ప్రోత్సహించేందుకు యూనిట్లు లేవు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు-2025 రాష్ట్రంలో విజయవంతంగా జరిగాయి.

**ప్రణాళికను సిద్ధం చేసిన ఆయుష్ శాఖ**

యోగాంధ్ర-2025 ప్రచార సమీక్ష సమావేశాల సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ప్రకృతి వైద్యం, యోగా ప్రయోజనాలు, పాఠశాల విద్యలో యోగాను సిలబస్ గా ప్రవేశపెట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా యోగా పరిషత్ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఈ మేరకు ఆయుష్ అధికారులతోవైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఈ మేరకు ఆయుష్ అధికారులతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆయుష్ అధికారులతో విపులంగా చర్చించారు. అనంతరం పరిషత్ ఏర్పాటు, కార్యకలాపాల నిర్వహణ, కమిటీల ఏర్పాటు ఎలా ఉండాలన్న దానిపై ఆయుష్ శాఖ ప్రణాళికను సిద్ధం చేసింది. వార్షిక వ్యయం కింద రూ.5 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేసింది. సుమారు 70 మంది వరకు సిబ్బంది. నిపుణులు అవసరమవుతారని అంచనా.

**రాష్ట్రంలో 4 ప్రచార కేంద్రాలు**

సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం కింద పరిషత్ ఏర్పాటవుతుంది. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నుంచి అదనంగా గ్రాంట్లు పొందే వీలుంది. ఈ పరిషత్ ద్వారా ఆరోగ్య సంరక్షణ నిపుణులు, అభ్యాసకులకు యోగా, ప్రకృతి వైద్యంపై శిక్షణ తరగతులు, పరిశోధలు జరుగుతాయి. రాష్ట్ర ప్రజల్లో యోగా, ప్రకృతి వైద్యం ప్రాధాన్యతపై అవగాహన పెంచడమే ధ్యేయంగా పరిషత్ కార్యకలాపాలుంటాయి. ఆరోగ్య సంరక్షణ, జీవనశైలి విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలో 26 జిల్లాలకు కలిపి విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతి లలో అధ్యయన, ప్రచార కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి.



విశాఖపట్నం ప్రచార కేంద్రం పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలున్నాయి. విజయవాడ కేంద్రం పరిధిలో కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలున్నాయి. ఒంగోలు కేంద్రం పరిధిలో పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలున్నాయి. తిరుపతి కేంద్రం పరిధిలో కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలున్నాయి.

# పారదర్శకంగా మెగా డీఎస్సీను నిర్వహించిన కూటమి ప్రభుత్వం

## -టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షులు నెట్టెం శ్రీరఘురాం



విజయవాడ, (ఎల్లో సింగం)

విజయవాడ ఆటోనగర్ లోని జిల్లా పార్టీకార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో నెట్టెం రఘురాం మాట్లాడుతూ%ల% నారా లోకేష్ పర్యవేక్షణలో విద్యాశాఖ మంత్రిగా ఈ మెగా డీఎస్సీని నోటిఫికేషన్ ఇచ్చిన 150 రోజుల్లో పూర్తి స్థాయిలో నిర్వహించి, ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించడం జరిగింది. ఇటీవల సంవత్సరాల్లో ఇది ఒక గొప్ప సందర్భం అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.? నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఉన్న పరిస్థితులను గమనించి, ఒక వాగ్దానం చేశారు. ?కూటమి ప్రభుత్వం రాగానే చంద్రబాబు నాయుడు మొట్టమొదటి సంతకం డీఎస్సీ మీదనే పెట్టడం జరిగింది. నారా లోకేష్ గారు ఛాలెంజ్‌గా విద్యాశాఖను తీసుకొని, అత్యంత సమర్థవంతంగా డీఎస్సీని నిర్వహించారు, దానిలో భాగంగానే నియామక పత్రాలు ఇవ్వబడ్డాయి.? గత 14 నెలలుగా ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు సమర్థవంతంగా సంస్కరణలు లోకేష్ గారు అమలు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న 15 సంవత్సరాల పాలనలో దాదాపు 1,96,000 (లక్షా తొంభై ఆరు వేల) ఉపాధ్యాయ ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీల విషయంలో కౌన్సిలింగ్ ప్రవేశపెట్టి, ప్రతిభ ఆధారంగా నిర్వహించడం చంద్రబాబు నాయుడు గారి హయాంలో ప్రారంభమైందని, అది ఈ రోజున కూడా అమలు జరుగుతోందని తెలిపారు.

# త్వరలో ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ప్రారంభం

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

- వంద మంది బీసీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్
- ఏటా డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం
-డీఎస్సీకి కూడా ఉచిత కోచింగ్ అందజేస్తాం : మంత్రి సవిత
-మంత్రి సవితను సత్కరించిన స్టడీ సర్కిల్ ఉద్యోగులు

అమరావతి :(ఎల్లో సింగం)
బీసీ స్టడీ సర్కిల్ ద్వారా త్వరలో సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో మంత్రి సవితను ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వచ్చినందుకు గానూ మంత్రిని వారు సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో వివిధ పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా త్వరలో సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ ఉచిత శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా త్వరలో సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత తొలి విడతగా 83 మందికి సివిల్ సర్వీసెస్ కోచింగ్ అందజేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు మరో బ్యాచ్ కు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ బ్యాచ్ లో వంద మంది వరకూ ఉంటారని తెలిపారు. అమరావతిలో అయిదు ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ప్రభుత్వం ఏటా డీఎస్సీ నిర్వహించాలని నిర్ణయించిందని, బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు డీఎస్సీ ఉచిత కోచింగ్ కూడా అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో 270 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపిక కావడానికి కృషి బీసీ స్టడీ సర్కిల్ సిబ్బందిని మంత్రి సవిత అభినందించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రి సవితకు ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వెంకటేశ్వరరావు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- జీఎస్టీ 2.0తో ప్రజలకు, వ్యాపారులకు మేలు
-ఎంపీ వేమిరెడ్డి ఆదేశాలతో ఐదవ రోజు అవగాహన కార్యక్రమం
-క్షేత్రస్థాయిలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు





నెల్లూరు (ఎల్లో సింగం)
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి అన్నారు. జీఎస్టీ 2.0తో అన్నింటా రేట్లు తగ్గి సామాన్య ప్రజలకు ఊరట దక్కుతోందని చెప్పారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు జీఎస్టీ 2.0 కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం ఐదో రోజు శుక్రవారం నెల్లూరు సిటీ పరిధిలోని సంతపేట నాలుగు కాళ్ల మండపం సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారులకు, ప్రజలకు, దుకాణదారులకు జీఎస్టీ 2.0 ద్వారా కలిగే లబ్ధిని వివరించారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. దీనిద్వారా ప్రజల పొదుపు పెరుగుతుందని పేర్కొన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ.. నేడు 2 స్లాబులకు ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. దీనిద్వారా ప్రజల పొదుపు పెరుగుతుందని పేర్కొన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ.. నేడు 2 స్లాబులకు తీసుకురావడం గొప్ప విషయమన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా దాదాపు 83 రకాల వస్తువుల ధరలను తగ్గించిందన్నారు. పాల ఉత్పత్తులు, హార్డ్‌వేర్, బ్యూటీ ప్రోడక్ట్స్, నిత్యావసరాలు వంటి అన్ని రకాల వస్తువులు తగ్గడంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. జీఎస్టీ తగ్గడం వల్ల స్థానికంగా వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి సీతారామన్ నిర్ణయాలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వంటివారు సమర్థించి సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారన్నారు. గత ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డిని, మంత్రిగా నారాయణ ను గెలిపించిన ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన గిఫ్ట్ జీఎస్టీ 2.0 అని వెల్లడించారు. మొబైల్స్, టీవీలు, ఏసీలు, కార్లు, కంప్యూటర్లు, బైక్ వంటి అన్ని వస్తువుల ధరలు తగ్గుదలతో ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన పన్నులను రోడ్లు, రైల్వేలు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్రం ఖర్చు చేస్తోందని చెప్పారు. జీఎస్టీ ద్వారా దాదాపు 2 లక్షల కోట్ల ప్రజా ధనం మార్కెట్‌లోకి వస్తుందని కేంద్రం అంచనా వేసిందని, దీని ద్వారా నగదు చలామణీ పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి, కనకేశ్వరావు, వినయ్, కిషోర్ సింగ్, జాన్ డేవిడ్, వాసు, కుక్క ప్రభాకర్, ఝాన్సీ, చైతన్య, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ భక్తులుగా క్యూలైన్లో అమ్మవారిని దర్శించుకున్న

## కలెక్టర్, పోలీస్ కమిషనర్

ఇంద్రకీలాద్రి, (ఎల్లో సింగం)
అమ్మవారి దర్శనానికి క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. కారణం.. పాలన వ్యవహారాల్లో నిత్యం తల మునకలై ఉండే కలెక్టర్, పోలీస్ కమిషనర్ సాధారణ భక్తుల్లా ఉచిత క్యూలైన్లో నిలబడడం. భక్తులకు అందుతున్న సౌకర్యాలు తెలుసుకునేందుకు, వారి ఇబ్బందులు గ్రహించేందుకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఇంద్రకీలాద్రి ఓం సర్కిల్ నుంచి ఉచిత క్యూలైన్లో నిలబడ్డారు. భక్తులతో మమేకమవుతూ వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ.. క్యూఆర్ కోడ్ ద్వారా వెలుగులోకి రాని సమస్యలు క్యూ లైన్ లో నిలబడటం ద్వారా గ్రహించామని చెప్పారు. కొన్నిచోట్ల చెత్త బుట్టలు, ఫ్యాన్లు లేకపోవడం వల్ల భక్తులు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించామన్నారు. వీటిని సత్వరం పరిష్కరిస్తామని తెలిపారు. గంటా 15 నిమిషాలలో ఉచిత క్యూలైన్లో చక్కటి దర్శనం లభించిందని, అమ్మవారిని ఎక్కువ సేపు చూసే అవకాశం లభించిందని తెలిపారు. ధ్వజస్తంభాన్ని స్పృశించే అవకాశం ఉచిత క్యూలైన్లోనే ఉంటుందన్నారు. ఇప్పటికే లక్ష మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారని,



అర్ధరాత్రికి ఈ సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. మూలా నక్షత్రానికి మూడు నాలుగు రోజుల ముందే భక్తుల తాకిడి పెరిగిందని, ఎంతమంది వచ్చినా దర్శనానికి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# సింహ వాహన సేవలో ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ

తిరుమల,సెప్టెంబరు 26(ఎల్లో సింగం)
తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజైన శుక్రవారం ఉదయం జరిగిన సింహ వాహన సేవలో నాలుగు ఆధ్యాత్మిక పుస్తకాలను టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఆవిష్కరించారు.

**ది క్వింటెస్సెన్స్ ఆఫ్ రిగ్ వేద ఆన్ ఇంట్రడక్షన్ వాసుదేవరావు**

వేదాలను వేసభగవానులు ఋగ్వేద యజుర్వేద సామవేద అధర్వణ వేదాలని నాలుగు వేదాలుగా విభజించారు ఈ వేద వాంగ్మయంను గురుకులాల్లో బోధిస్తూ వచ్చారు. తర్వాత కాలంలో ఈ వేద వాంగ్మయం గ్రంథస్తం చేశారు. ఋగ్వేదం మానవాళి యొక్క ప్రాచీనమైన ఆధ్యాత్మిక గ్రంథం. జీవాత్మ పరమాత్మల మధ్య ఉన్న బంధాన్ని తెలియజేస్తుంది. సనాతన భారతీయ సంస్కృతి పురోగతిలో ఋగ్వేదం ఒక ప్రధానమైన మైలురాయిగా నిలిచింది. ఋగ్వేదంలోని ప్రధాన విషయాలను పరిశీలించి ఎంపిక చేసి ఆంగ్లంలో వాటికి విశేషమైన వ్యాఖ్యానాన్ని అందించారు.

**శ్రీహరి భక్త విజయం ,డాక్టర్ నర్సం నరసింహ చార్య**

కలియుగంలో భగవంతుని చేరుకునే ఏకైక సాధనం భక్తి. భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్ముడు భక్తితో పత్రం, పుష్పం, ఫలం, తోయం ఏది ఇచ్చినా స్వీకరిస్తాను అన్నారు. భక్తి లేకుండా సమర్పించిన బంగారమైన పరమాత్ముడు స్వీకరించడు. కలియుగంలో హరినామ స్మరణకు మించిన తరుణోపాయం లేనే లేదు. భగవంతుని చరిత్రను తెలుసుకోవడం, అర్థం చేసుకుని మననం చేసుకోవడం,వారి ఆదర్శాలను అందుకోవడం ద్వారా మానవ జీవనం సఫలం అవుతుంది. శ్రీహరి భక్త విజయం అనే గ్రంథంలో ప్రహ్లాదుడు, అంబరీష్యుడు, కుబేరుడు, ధ్రువుడు, నారదుడు మున్నగు భాగవతోత్తముల కథలతో పాటు వెంకటాచలం మహత్యంలోని కథలను కూడా సులభమైన తెలుగులో అందించారు.

**ఆనంద నిలయం,డాక్టర్ ఎస్ ఎస్ లీ**

వెంకటాద్రి కి సమానమైన క్షేత్రం కానీ, శ్రీ వేంకటేశ్వర స్వామికి సమానమైన దైవం కానీ ఇంతకుముందు లేదు. ఇకపై ఉండబోదు అని వివిధ పురాణాలు తెలియజేస్తున్నాయి. శ్రీ వేంకటేశ్వర స్వామి వారు వెంకటాద్రిని చేరిన విధానం, వరాహ క్షేత్రంపై నివాసం ఏర్పరచుకొని ఆనంద నిలయ దివ్య విమానాన్ని వైకుంఠం నుండి తెప్పించుకోవడం, పద్మావతి శ్రీనివాసుల కళ్యాణంతో పాటు స్వామి పుష్కరిణి మహత్యం, తిరుమల క్షేత్రంలోని దివ్య



తీర్థాలు, తొండమానుని ఇతివృత్తం మొదలైన అనేక విషయాలను కన్నడ భాషలో ఈ గ్రంథం వ్రాశారు. ఈ కార్యక్రమంలో ప్రచురణల విభాగం ప్రత్యేకాధికారి డా. ఆకెళ్ల విభీషణ శర్మ, ఉపసంపాదకులు డా. నరసింహాచార్య, రచయితలు పాల్గొన్నారు.

## స్వర్ణముఖిపై బ్రిడ్జిల నిర్మాణానికి రూ.80 కోట్లు మంజూరు చేయండి.

### అసెంబ్లీలో ఎమ్మెల్యే పులివర్తి వెంకటమణి ప్రసాద్ (నాని) విజ్ఞప్తి

#### నిధుల మంజూరుకు ఆర్ అండ్ బి శాఖామంత్రి బిసి జనార్దన్ రెడ్డి హామీ

చంద్రగిరి:(ఎల్లో సింగం)
తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం లోని స్వర్ణముఖి నదిపై నాలుగు బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 80 కోట్లు నిధులు మంజూరు చేయాలని శాసనసభలు ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) శుక్రవారం అమరావతిలో జరిగిన శాసనసభ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుని కోరారు. తిరుపతి రూరల్ మండల పరిధిలో స్వర్ణముఖి నదిపై చిగురువాడ, తనపల్లి, తిరుచానూరు, అప్పలాయగుంట ప్రాంతాలలోని బ్రిడ్జిలు 2021 వ సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు కూలిపోయాయని, దీంతో తాత్కాలిక రోడ్డుపై ప్రజలు, శ్రీవారి భక్తులు రాకపోకలు సాగిస్తున్నారని సభలో మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నాలుగు ప్రాంతాలలో స్వర్ణముఖి నదిపై బ్రిడ్జిలు నిర్మిస్తే వివిధ ప్రాంతాల నుండి తిరుమల, తిరుపతి, తిరుచానూరు దేవాలయాలకు దైవ దర్శనాల కోసం వచ్చే శ్రీవారి భక్తులకు, మూడు నియోజకవర్గాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అడిగిన విజ్ఞప్తికి రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పందిస్తూ తిరుపతి పట్టణానికి అనుసంధానంగా ఉన్న ఈ నాలుగు బ్రిడ్జిలు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ బ్రిడ్జిలు నిర్మాణం పూర్తయితే తమిళనాడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి తిరుపతికి వచ్చే శ్రీవారి భక్తులకు, తిరుపతి నుండి



అప్పలాయగుంట, నారాయణవనం, రాయల చెరువు ప్రాంతాలకు వెళ్లే భక్తులకు, పర్యాటకులకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. దీనిపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే పులివర్తి వెంకటమణి ప్రసాద్( నాని) కృతజ్ఞతలు తెలిపారు.

## వేడుకగా ఆరిమాకుల పల్లె ఆరిమాను గంగమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు

### అమ్మవారి సేవలో తరించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు

ఎస్ ఆర్ పురం మండలం సెప్టెంబర్ 26(ఎల్లో సింగం)
గంగాధర నెల్లూరు నియోజకవర్గం, ఎస్ఆర్ పురం మండలం, తయ్యూరుపాయికట్టు ,ఆరి మాకులపల్లెలో వెలసిన ఆరిమాను గంగమ్మ ఆలయంలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు గంగమ్మ అమ్మవారి సేవలో తరించారు. అమ్మను దర్శించి మొక్కలు చెల్లించుకున్నారు. అంతకు ముందు ఆరిమాకులపల్లెకు చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.ఆరిమాను గంగమ్మ ఆలయ ముఖద్వారం వద్ద ఆలయ ధర్మకర్తలు, ఆలయ ఈ.వో., అధికారులు, అర్చకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు , ప్రజలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాల నడుమ చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ తో కలిసి ఆరిమాను గంగమ్మ ఆలయానికి చేరుకుని, అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు ఎం.పి.దగ్గుమళ్ళ ప్రసాదరావుకు వేదాశీర్వచనం అందించగా.ఆలయ ధర్మకర్తలు, ఈ.వో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ. సకాలంలో విస్తారంగా వర్షాలు కురిసి.పల్లె ప్రాంతాలు పాడిపంటలతో



తులతూగాలనీ, పల్లె ప్రజలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలనీ అమ్మ వారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య శెట్టి. హిమాచలపతి రెడ్డి , జలంధర్ నాయుడు, హేమాద్రి యాదవ్ వెంకటరమణ ముని రెడ్డి నాయకులు గంధం నేని రాజశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు..

## భక్తులందరికీ ఉచిత దర్శనమే దర్శన టికెట్ల విక్రయాలు నిలిపివేత

### -దుర్గగుడి ఈవో శీనా నాయక్



ఇంద్రకీలాద్రి,(ఎల్లో సింగం)
అన్ని రకాల దర్శన టికెట్ల విక్రయాలను నిలిపివేశామని, భక్తులందరికీ ఉచితంగానే అమ్మవారి దర్శనం కల్పిస్తున్నామని దుర్గగుడి ఈవో శీనా నాయక్ తెలిపారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత కల్పించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అయితే, నిర్దేశించిన సమయాల్లో విఐపి దర్శనాలు కొనసాగుతాయని చెప్పారు. నిర్దేశిత సమయాలు పాటించని విఐపి ల వల్ల సామాన్య భక్తులకు అసౌకర్యం కలుగుతోందన్న విషయాన్ని ప్రముఖులు గమనించాలన్నారు.

**శుక్రవారం సాయంత్రానికి 28 లక్షల ఆదాయం**

దసరా ఉత్సవాలలో ఐదవ రోజు అయిన శుక్రవారం సాయంత్రం 6 గం. సమయానికి పలు రకాల సేవల రూపేణా రూ. 28లక్షల 21 వేల 637 రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. 15 రూపాయల లడ్డులు 19,121 విక్రయించగా 2లక్షల 86వేల 815 రూపాయలు , వందరూపాయల లడ్డు బాక్స్ లు 23,581 విక్రయించగా రూ.23,58,100 ఆదాయం వచ్చిందన్నారు. ఇవి కాకుండా పరోక్షంగా జరిగిన ప్రత్యేక కుంకుమార్చనల ద్వారా 20 వేలు, ప్రత్యేక పరోక్ష చండిహోమం ద్వారా 4 వేలు, శ్రీచక్రార్చన ద్వారా 6,000 అదేవిధంగా ప్రత్యేక ఖడ్గమాలార్చన ద్వారా 35,812 రూపాయలు ఫోటో& క్యాలెండర్ల విక్రయం ద్వారా 4,890 రూపాయలు, కేశఖండన ద్వారా రూ.1,01,520 ఇతరత్రా 4,500 రూపాయల ఆదాయం వందరూపాయల లడ్డు బాక్స్ లు 23,581 విక్రయించగా రూ.23,58,100 ఆదాయం వచ్చిందన్నారు. ఇవి కాకుండా పరోక్షంగా జరిగిన ప్రత్యేక కుంకుమార్చనల ద్వారా 20 వేలు, ప్రత్యేక పరోక్ష చండిహోమం ద్వారా 4 వేలు, శ్రీచక్రార్చన ద్వారా 6,000 అదేవిధంగా ప్రత్యేక ఖడ్గమాలార్చన ద్వారా 35,812 రూపాయలు ఫోటో& క్యాలెండర్ల విక్రయం ద్వారా 4,890 రూపాయలు, కేశఖండన ద్వారా రూ.1,01,520 ఇతరత్రా 4,500 రూపాయల ఆదాయం వచ్చిందని తెలిపారు. సాయంత్రం 6 గంటల సమయానికి 90,006 మంది భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నట్లు చెప్పారు. రాత్రి గం. 12 వరకు అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉన్నందున ఈ సంఖ్య మరింత పెరగవచ్చని తెలిపారు. చిన్నారులు తప్పిపోకుండా 6,185 ట్యాగ్ లు చిన్నపిల్లలకు వేశామన్నారు. 23,656 మందికి అన్న ప్రసాద విచారణ చేసినట్లు తెలిపారు.

# “సూపర్ 6 - జీఎస్టీతో రాష్ట్ర ప్రజలకు డబుల్ బెనిఫిట్స్”

- APG&BC చైర్మన్ మన్నూరు సుగుణమ్మ
- సూపర్ 6 పథకం ప్రజల మనసులు గెలుచుకుంది
- జీఎస్టీతో కుటుంబానికి వార్షికంగా రూ.15,000 ఆదా
- మెగా డిఎస్సీ విజయవంతం అభ్యర్థుల ఆనందం సందడి
- 15 రోజుల ప్రచార నేతల కార్యచరణ
- బూత్ ఇంచార్జీలకు ప్రత్యేక సూచనలు






తిరుపతి సెప్టెంబర్ 26 (ఎల్లో సింగం)

రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ వేగంగా పరిగెడుతుందని APG&BC ఛైర్మన్ మన్నూర్ సుగుణమ్మ తెలిపారు. రాష్ట్ర ప్రజలు డబుల్ బెనిఫిట్స్‌ను అనుభవిస్తున్నారు అని పేర్కొన్నారు. ముఖ్యంగా సూపర్ 6 మరియు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ విధానం వల్ల పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని చెప్పారు. సూపర్ 6 పథకం ద్వారా ప్రజలకి ఆరు కీలక వరాలు చేర్చడంలో ప్రభుత్వం విజయవంతమైందని తెలిపారు. ఇదే తరహాలో జీఎస్టీ విధానం ద్వారా ప్రతి కుటుంబానికి సగటున రూ.15,000 వరకు ఆదా అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమాలు ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు రేపటి నుంచి 15 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం నిర్వహించాల్సిందిగా క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలకు సూచనలు ఇచ్చినట్టు తెలిపారు. నిన్నటి రోజున మెగా డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ సభ ఎంత విజయవంతంగా జరిగిందో కూడా గుర్తుచేశారు. మెగా డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ సభ ఎంత విజయవంతంగా జరిగిందో కూడా గుర్తుచేశారు. నియామకాలను అందుకున్న అభ్యర్థుల ఆనందం రాష్ట్ర ప్రభుత్వంకు మళ్లీ విశ్వాసాన్ని కలిగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సురా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, రుద్రకోటి సదాశివం, మన్యం శ్రీనివాసులు, మునిశేఖర్ రాయల్, శ్రీహరి నాయుడు, వేణుగోపాల్ నాయుడు, ఊట్ల సురేంద్ర నాయుడు, అరగొండ చంద్ర, ఆనంద్ బాబు యాదవ్, విశ్వనాథం, ఆముదాల తులసిరాం, పుష్పావతి, బ్యాంకు శాంతమ్మ, హేమావతి, అనిత, రేవతి, సుజాతమ్మ, సోంపల్లి తులసి లత వంటి పలువురు నాయకులు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ పాలనతో ప్రజలు ఆశాభావంతో ఉన్నారని, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి

- దీనిపై ఎన్నికల ముందు హామీ కూడా ఇచ్చామన్న ఎమ్మెల్యే
- పెరుగుతున్న జనాభాకనుగుణంగా డ్రైనేజీ సమస్య వస్తోంది
- డీపీఆర్ కూడా ఇచ్చాం.. వెంటనే ఆమోదించాలని విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే

అనంతపురం (ఎల్లో సింగం)

అనంతపురం నగరంలోని దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మరోసారి అసెంబ్లీ వేదికగా ప్రజా వాణిని వినిపించారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో 50డివిజన్లు, 4పంచాయతీలు ఉన్నాయన్నారు. ఇప్పటికే నగరంలో జనాభా 5లక్షలు దాటిందని.. డ్రైనేజీ సమస్య కూడా పెరుగుతోందన్నారు. అందుకే దీనికి శాశ్వత పరిష్కారం కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చాలా అవసరం అన్నారు. 2024ఎన్నికల ముందుకు హామీ ఇచ్చిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. గత ఏడాది అక్టోబర్ 17న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు, డిసెంబర్ 30న ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి సమస్యను వివరించి వినతి పత్రం అందజేసినట్టు చెప్పారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డీపీఆర్ కూడా ఇచ్చినట్టు వివరించారు. కావున వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ఆమోదం తెలిపి..



పనులు వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ లను విజ్ఞప్తి చేశారు.

# బాపట్ల బిడ్డకు మరో గౌరవం!



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మున్సిపల్ కమీషనర్‌గా సేవలందిస్తున్న వడాలశెట్టి నిర్మల్ కుమార్‌కు మరో కీలక బాధ్యత వరించింది. ఇటీవలే అమలాపురంలోని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి (DSDO)గా పనిచేస్తున్న పి.ఎస్. సురేష్ కుమార్ ఆగస్టు 31న పదవీ విరమణ చేయగా, పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నిర్మల్ కుమార్‌కు ఆ పదవికి సంబంధించిన పూర్తి అదనపు బాధ్యతలు (%ఖీూాజ%) అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శాఖాపరమైన అన్ని కార్యకలాపాలకు ఆయన హాజరుకావాలని ఆదేశించారు. ఇప్పటికే మున్సిపల్ కమిషనర్‌గా ప్రజాపాలనలో విశేష కృషి చేస్తున్న నిర్మల్ కుమార్‌కు ఈ కొత్త బాధ్యత తో మరింత ప్రాధాన్యత లభించింది. బాపట్ల ప్రాంతానికి చెందిన ఆయనకు జిల్లాలోని క్రీడా అభివృద్ధి బాధ్యతలు వరించడంతో, స్థానికంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. క్రీడల అభివృద్ధిపై ఆయన చూపే దృష్టి, కొత్త బాధ్యతలను ఎలా సమర్థవంతంగా నిర్వహిస్తారో అనే ఆసక్తి ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా నెలకొంది.

# చంద్రగిరి శ్రీ మిట్ట గంగమ్మకు సారెను సమర్పించిన

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

చంద్రగిరి సెప్టెంబర్ 25(ఎల్లో సింగం)

చంద్రగిరి పట్టణంలో వెలసిన శ్రీ మిట్ట గంగమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు అభయమిచ్చారు.
ఈ సందర్భంగా తుడా చైర్మన్, టిడిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి అమ్మవారికి సారెను సమర్పించారు. ముందుగా టవర్ క్లాక్ వద్దనున్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం పసుపుకుంకుమ, పండ్లుపూలు, పట్టువస్త్రాలతో మేళతాళాలు, మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా శ్రీ మిట్ట గంగమ్మ ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి సారును సమర్పించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తుడా చైర్మన్



అమ్మవారి శేష వస్త్రాన్ని బహుకరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# పైనాపిల్ పంట బాగుంది

## ఐటిడిఎ పిఒ పవార్ స్వప్నిల్ జగన్నాథ్



సీతంపేట సెప్టెంబర్26(ఎల్లోసింగం)

ఐటిడిఎ ద్వారా పంపిణీ చేసినకొత్తరకం మారిషస్ పైనాపిల్ పంట బాగుందనిఐటిడిఎ పిఒ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. శుక్రవారం మండలంలోని బిల్లగూడ, ఇప్పగూడగ్రామాల్లో సాగు చేస్తున్న పైనాపిల్ పంటలనుఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంటసాగు విధానాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. సక్రమమైన పద్ధతిలో సాగు చేస్తే అధిక దిగుబడివస్తుందని అన్నారు. దీనిద్వారా రైతులు అధికఆదాయం పొందవచ్చని అన్నారు. జీడి, మామిడిపునరుద్ధరణ పథకంలో భాగంగా జీడి, మామిడిపంట అధికవచ్చేలా చర్యలుతీసుకోనున్నట్లు పిఒ తెలిపారు. వచ్చే ఏడాదిసీతంపేట మండలంలో ఈతమానుగూడ,కీసరజోడు, బిల్లగూడ, భామిని మండలంలోపాలిష్ కోట, నల్లరాయిగూడ, మనుమకొండగ్రామాల్లో జీడి మామిడిని ప్రయోగాత్మకంగా సాగుచేయనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల ప్రతి చెట్టుకురెండు నుంచి మూడు కిలోల దిగుబడిపెరుగుతుందని చెప్పారు. అనంతరం సీతంపేటతురాయపువలస ఉద్యానవన నర్సరీనిపరిశీలించారు. అక్కడున్న మొక్కలను పరిశీలించి,అంటుకట్టు విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఐటిడిఎ ఉద్యాన శాఖ అధికారిఎస్. వి. గణేష్, హెచ్ ఒ జయశ్రీ, రైతులు తోటమొఖలింగం, పార్వతి, శీను తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి వేడుకల్లో భక్తి, భవ్యత, సాంస్కృతిక శోభ

విజయదశమి ,దశమి రాత్రుల సందర్భంగా మండపాలకు వెళ్లిదుర్గమ్మమాతలను దర్శించుకున్నపి, హనుమంతరావు చౌదరి తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు, ఆర్గనైజర్ సెక్రటరీ లక్ష్మీ పద్మా చౌదరి, 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే విజయదశమి 11 రోజులు జరుగును కర్నూలు నగరంలో గౌరవనీయులు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ గారు దుర్గా ఘాట్ ను నిర్మించి కొన్ని సంవత్సరాల నుండి నగరంలో భక్తులకు దుర్గామాత విగ్రహాలను వారికి ఉచితంగా ఇచ్చి దుర్గా పూజల నిర్వహించేందుకు సహాయ సహకారాలు అందిస్తున్నారు ఈ సంవత్సరం కూడా 45 విగ్రహాలు నగరంలోని భక్తులకు ఇచ్చాడు పరిశ్రమల మంత్రివర్యులు టీజీ భరత్ గారు కూడాఎం తో భక్తిశ్రద్ధలతో భక్తులకు సహాయ సహకారాలు అందిస్తున్నారు అదేవిధంగా దుర్గాదేవి మండపాల దగ్గర పూజలు నిర్వహించి కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు మన సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు తెలియాలంటే



ప్రతి దుర్గా మండపం దగ్గర సాంస్కృతికకార్యక్రమాలు ఏర్పాటు చేసి కళాకారులను ప్రోత్సహించాలని కళాకారుల నుగౌరవించాలని పి హనుమంతరావు చౌదరి తెలియజేశారు

# పార్వతీపురం మున్సిపాలిటీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

- మున్సిపాలిటీకి కావలసింది 9కెఎల్డి అయితే ప్రస్తుతం వస్తున్నది 3 ఎం ఎల్ డి
- తాగునీటి కోసం ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు
- మంచినీటి నిర్వహణ కోసం ఏ స్కీమ్ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారు
- అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ దృష్టికి తీసుకెళ్లిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- చరిత్ర కలిగిన పార్వతీపురం మున్సిపా లిటీలో తాగునీటి సమస్య పరిష్కారా నికి తక్షణమే చర్యలు చేపట్టాలని పార్వ తీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కోరారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ పార్వతీపురం ము న్సిపాలిటీ 1970 లో ఏర్పడిందన్నారు. అయితే ప్రధాన సమస్య తాగునీటి సమస్యపై మీ ద్వారా సంబంధిత మం త్రి కి తెలియజేస్తున్నానని ప్రధాన సమస్య తాగునీటి సమస్యపై మీ ద్వారా సంబంధిత మం త్రి కి తెలియజేస్తున్నానని స్పీకర్ కు తెలిపారు. ప్రస్తుతం సరఫరా అవుతున్న మంచినీరు తాగడానికి కాదు మరి ఏ ఇతర ప్రయోజనాలకు కూడా పనికిరాని విధంగా ఉందని, ఇది గత 50 ఏళ్ల క్రితం నుంచి జరుగుతున్న పరిణామమని అన్నారు. అయితే ప్రస్తుతం మా మున్సి పాలిటీకి కావలసిన తాగునీరు 9 కె ఎల్ డి అయితే కేవలం 3 ఎం ఎల్ డి తాగు నీటిని సరఫరా చేస్తున్నారని, దీనివల్ల మున్సిపాలిటీ ప్రజలు నీటికి చాలా ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నా రు. మీ ద్వారా సంబంధిత మంత్రి కి తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే బోనెల అన్నారు. ప్రధానంగా మంచినీటి సరఫ రాకు సంబంధించి మున్సిపాలిటీకి ఏ ఏ పథకాల నిధులు మంజూరు అవుతు న్నాయో తక్షణమే తెలియజేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులు బట్టి చూస్తే మున్సిపాలిటీలో లక్ష మందికి తాగునీ రు అందించాలంటే పెద్ద ఛాలెంజ్ తో కూడుకున్న విషయం అన్నారు. ఈ సమ స్య పరిష్కారం అవ్వాలంటే ఈ పిటిషన్ ను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు...




# జిఎం కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

## ముఖ్య అతిదిలు గా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఏం.షాలెం రాజు , సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి సంబురాలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ బతుకమ్మ పండుగలో బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చినట్లుగా సింగరేణి సంస్థ కూడా ఒక కుటుంబంగా కలిసి ఉంటుందని తెలియజేశారు జిఎం కార్యాలయ మరియు ఇతర కార్యాలయ ఉద్యోగినులు మరియు సేవా సభ్యులు లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలపై నృత్యాలు చేస్తూ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిభింభించే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే తేదీ. 27.09.2025న జరిగే ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ వేడుకలలో బతుకమ్మల పేర్చికొచ్చిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ మరియు 10 కన్సోలేషన్ బహుమతులు బహుకరించడం జరుగుతుందని,తేదీ. 27.09.2025న జరిగే కార్యక్రమానికి ఉద్యోగులు, మహిళలు మరియు వారి కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు కొత్తగూడెం ఏరియా



సేవ అధ్యక్షురాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి , పద్మజా కోటిరెడ్డి, లేడీస్ క్లబ్ సభ్యులు పద్మావతి సూర్యనారాయణ రాజు, సేవా సెక్రటరీ వై అనిత, మరియు జిఎం కార్యలయం మహిళా ఉద్యోగినులు, రెస్క్ స్టేషన్ లో నివాసముంటున్న ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యులు, ఇతర సేవా సభ్యులు, పాల్గొన్నారు.

# శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్ధానములో

## శరన్నవరాత్రుల మహొూత్సవములు

గుడ్లవల్లేరు ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి:
కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ది. 22.09.2025 నుండి 02.10.2025 వరకు శ్రీదేవి శరన్నవరాత్రులు మహొూత్సవములులో భాగముగా ఆశ్వయుజ శుద్ధ చతుర్ధి సందర్భముగా శ్రీ కొండలమ్మ అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనము ఇచారని. 05 వ తేదిన ఉదయం ప్రాతకాలార్చన, ఉ గం. 9-00 ల నుండి శ్రీ అమ్మవారికి సహస్రనామార్చన, శీఘ్ర వివాహమునకు, కుజదోష పరిహారమునకు, శ్రీ కాత్యాయనీ మూల మంత్ర హవనములు జరిగినవి. శ్రీ అమ్మవారి దేవస్థానంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ ఈడే వెంకట విష్ణు మోహన్ రావు, సభ్యులు శ్రీమతి తూము రాజ్యలక్ష్మి, శ్రీమతి గుడ్లవల్లేటి వాణి, శ్రీ ముంగం ఆంజనేయులు, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, శ్రీ వడ్లమూడి రవీంద్ర బాబు, శ్రీమతి పెద్దిబోయిన శ్యామలా దేవి మరియు ఎక్స్-అఫీషియో మెంబర్ శ్రీ రుద్రపాక శరశ్చ0ద్ర శివ సంతోష్ శర్మ , శ్రీ అమ్మవారి దేవస్థానంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని, కుంకుమ పూజ మరియు హెూమ కార్యక్రమం నిర్వహించామని, ఈరోజు ఉ. గం. 11.30 లకు శ్రీ నాగసాయి మహిళా భక్త సమాజం, భోగిరెడ్డిపల్లి వారిచే భజన, మధ్యాహం 1.00 లకు శ్రీ విజయ దుర్గా భజన సమాజం, గుడివాడ వారిచే భజన, మధ్యాహ్నం గం. 3.00 లకు శ్రీ విఘ్నేశ్వర భజన సమాజం, తరకటూరు వారిచే భజన కార్యక్రమాములు నిర్వహించామని, సాయంత్రం గం. 5-30 ని. ల నుండి తరకటూరు వారిచే భజన కార్యక్రమాములు నిర్వహించామని, సాయంత్రం గం. 5-30 ని. ల నుండి సాయంకాలార్చన, ఉంజల్ సేవ, పంచహారతులు, మంత్ర పుష్పములు, చతుర్వేదస్వస్తి అనంతరం తీర్ధ ప్రసాద వితరణ చేసామని. రాత్రి గం. 7.00 లకు పాదర్తి సిస్టర్స్ గుడివాడ వారిచే కూచిపూడి నృత్యప్రదర్శన, రాత్రి గం॥ 9.30 "॥లకు శ్రీ బాలసరస్వతి నాట్యమండలి, చిన్నాపురం వారిచే బాలనాగమ్మ అను పౌరాణిక నాటకం వంటి కార్యక్రమాలు నిర్వహించామని, శ్రీదేవి



శరన్నవరాత్రిఉత్సవములు సందర్భముగా విచ్చేయు భక్తులకు ఏవిధమైన అసౌకర్యము కలుగకుండా దేవస్థానము పరిసర ప్రాంతములలో పారిశుధ్య కార్మికులతో బ్లీచింగ్ చల్లిస్తూన్నామని. పోలీస్ డిపార్ట్మెంట్ వారితో ఔట్ పోస్ట్, మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్ వారితో ఫ్రీ మెడికల్ క్యాంప్ లు మరియు అగ్ని మాపక



శాఖ వారిచే తగు ముందస్తు జాగ్రత్త ఏర్పాటు చేసామని శుక్రవారం అమ్మవారికి శ్రీ గజలక్ష్మీ దేవి అలంకరణలొ దర్శనం ఇచ్చారని, ఉదయం గం. 10.00 లకు వివిధ రకముల ఫలరసాలతో పంచామృతములతో, సుగంధ ద్రవ్యాలతో శ్రీ అమ్మవారికి అభిషేకము చేసామని. అనంతరం లక్ష కుంకుమార్చన పూజ లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని, సాంస్కృతిక కార్యక్రమాలు,పౌరాణిక నాట్య ప్రదర్శన లును వివిధ గ్రామాల నుండి భారీగా ప్రజలు పాల్గొని వీక్షిస్తున్నారని, ఆలయ కార్యనిర్వాహనాధికారి ఆకుల కొండలరావు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలియచేసారు

## కాశివిశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానము పాలకవర్గం



విజయవాడ ఎల్లో సింగం,
చల్లపల్లి బంగ్లా సమీపంలోనికాశివిశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానం బోర్డు అఫ్ ట్రస్టుల నియామకం జరిగింది. సభ్యులకు ఉత్తర్వులు అందాయి,రెండు సంవత్సరాల కాల పరిమితితో కూడాన 12 మంది సభ్యులలో వంశపారంవర్య ధర్మకర్తలు ఇద్దరు ఆలయ అర్చకులు ఒకరు కాగా మిగిలిన 9 మంది వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులను బోర్డులో నిర్మించారు. వంశపార%శీ%వర్య ధర్మకర్తల నుంచి అద్దేపల్లి మాధవరావు,అద్దేపల్లి సూర్యనారాయణ ఉన్నారు, మిగిలిన వారిలో ఆలపాటి జయరాం (రాము), చింత దుర్గారావు,దాసరి జయరాజ్, గులివిందల లీలావతి, కొంపల్లి భాను ప్రకాష్,ఇ. అపర్ణ లక్ష్మి,బత్తుల కామేశ్వరి, బలుసు కృష్ణసాయి, రాయపాటి ధన లక్ష్మి,బేరవ రాజ్,యారావల్లి రామచంద్ర మూర్తి,(అర్చకులు-ఎక్సఆఫీషియొ)ఉన్నారు, ఎన్నికైన సభ్యులందరు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ప్రభుత్వవిప్ శాసనసభ్యులు గౌరవ శ్రీ బోండా ఉమా మహేశ్వరరావు గారికి, మరియు రాష్ట్ర నాగ వంశ సాధికార సమితి చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు,

# కాశి విశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానం పాలకవర్గ కమిటీ నెంబర్ గా

## గులివిందల లీలావతి



చల్లపల్లి బంగళ సమీపంలోని కాశీవిశ్వేశ్వర దేవస్థానం కమిటీ బోర్డు నెంబర్ గా నన్ను నియమించినందుకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ప్రభుత్వవిప్ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ బోండా ఉమా మహేశ్వరరావుగారికి, మరియు నాగవంశ సాధికర కమిటి చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, దేవస్థానము అభివృద్ధిలో సభ్యులు అందరికీ సహాయ సహాకరములు అందిస్తానని తెలియజేసుకుంటున్నాను.

# మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలి

**- అధికారులకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి**

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం మన్యం జిల్లాలో మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్ట ర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. అందరి అధికారులు,సిబ్బంది భాగస్వామ్యం,సహకారంతోనే అది సాధ్యమవుతుందని అన్నారు. ఇందుకోసం జిల్లా లోని అందరి శాఖాధికారులు, సిబ్బంది కి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ప్రభాకర రెడ్డి సూచించారు.శిక్షణ కార్యక్రమానికి ప్రతిపాదనలు చేయాలని, శిక్షణకు మాస్టర్ ట్రైనీలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు.జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్ర వారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, సరఫరా చేసే వారికి విధిగా శిక్షలు పడేలా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. అటవీ ప్రాంతం గుండా, బస్సులు, ఇత ర వాహనాల ద్వారా జరిగే మత్తు పదా ర్థాల అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఉంచాలని అన్నారు.గంజాయి,ఇతర మత్తు పదార్థాల వలన కలిగే చెడు ప్రభావాల పై గ్రామ స్థాయిలో, విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యా సంస్థలలో మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు అక్రమ రవాణా కాకుండా అడ్డుకట్ట వేయడంలో అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని కలెక్టర్ ప్రభాకర రెడ్డి హితవు పలికారు.అనంతరం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడు తూ అంతరాష్ట్ర సరిహద్దులలో చెక్ పోస్టులు, సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు.ఇప్పటివరకు 17 కేసుల్లో 40 మంది ని అరెస్టు చేసి 2,054 కేజిల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని,16 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.అనుమానంగా ఉండే దుకాణాలు, పదార్థాలు,స్థలాలపై పటిష్ట నిఘా పెట్టి కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు.యువత మత్తుకు బానిసలు కాకుండా ఉండేందు కు కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నామని,విద్యా ర్థులకు




అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అందరి అధికారుల సహకారంతో పూర్తిగా నిర్మూలించేందుకు కృషిచేస్తున్నట్లు ఎస్పీ ఎస్.వి. మాధవరెడ్డి వివరించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, డీఎస్పీ ఎం.రాంబాబు, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, డీఎఫ్ఓ జి.ఎ.పి. ప్రసూన,జిల్లా రవాణా అధికారి టి.దుర్గా ప్రసాద్ రెడ్డి, అసిస్టెం ట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు ఎ.సంతో ష్, జీవన్ కిషోర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వై.నాగేశ్వరరావు, జిల్లా ప్రజా రవాణా అధికారి పి. వెంకటేశ్వరరావు, బీసీ, సాంఘిక సంక్షే మ అధికారులు ఇ.అప్పన్న, ఎం.శ్యామ ల, డ్రగ్ కంట్రోల్ అధికారి ఆషా షేక్, ఇత ర జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# సేవలతోనే రోటరీ సంస్థకు గుర్తింపు....

## రొటేరియన్లు సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యత నివ్వాలి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

రోటరీ సభ్యులంతా సామాజిక సేవా కార్యక్రమాలకు అధిక ప్రాముఖ్యతనిచ్చి రోటరీ సంస్థకు సమాజంలో గుర్తింపు తీసుకొని రావాలని రోటరీ జిల్లా 3020 పూర్వ మెంబర్ షిప్ చైర్మన్ ఏ.వి. రంగా రావు సభ్యులకు సూచించారు.శనివా రం ఆయన బొబ్బిలి రోటరీ క్లబ్ ను సం దర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వారణాసి శ్రీహరి,శివకాంత్ ల ను బొబ్బిలి రోటరీ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలను, ప్రాజెక్ట్స్ లను అడిగి తెలుసుకున్నారు.అనంత రం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆదర్శవంతమైన వ్యక్తులను సభ్యులు గా చేర్పించాలన్నారు, పోలియో నియం త్రణకు నిధుల సేకరణ చేయాలన్నారు. యువతకు వృత్తి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అనంత రం జిల్లా చైర్మన్ జె సి రాజు మాట్లాడు తూ రోటరీ జిల్లా గ్రాంట్ ద్వారా సమకూ ర్చిన కుట్టుమిషన్ లను, మెట్రీస్ లను పంపిణీ చేస్తామన్నారు.అలాగే కోమటి పల్లి లో నిర్వహిస్తున్న మిల్లినియం సా ఫ్ట్వేర్ సొల్యూషన్ లో కంప్యూటర్ శిక్షణ నిమిత్తం యువతను



పంపించి శిక్షణ ఇప్పిస్తామన్నారు.అనంతరం బొబ్బిలి రోటరీ సభ్యులు రంగారావు ను సత్క రించారు.ఈ సమావేశంలో బొబ్బిలి పూ ర్వ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసరావు,స భ్యులు కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పా ల్గొన్నారు..

# ఎంఎల్ఎస్ పాయింట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్.....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం మన్యం జిల్లాలో పాలకొండలోని మండల స్థాయి నిత్యావసర సరుకుల గోదామును ( ఎం ఎల్ ఎస్) పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ స్టాక్ రిజిష్టర్లలో పేర్కొ న్న విధంగా నిల్వలు ఉన్నవి, లేనివి తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు, మార్గదర్శకాలను జారీచేశారు.రికార్డు లు పారదర్శకంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ఈ పర్యటనలో పౌర సరఫరాల అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# గౌతంపూర్ గ్రామము నందు ఉచిత మెడికల్ క్యాంప్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా గౌతంపూర్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు తేదీ.26.09.2025 న ఉదయం 10.00 గంటలకు నుండి సాయంత్రం 3.00 గంటల వరకు గౌతంపూర్ పంచాయతీ కార్యాలయం నందు చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి మరియు ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సు ను కల్పించి మరియు వివిద ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ యొక్క ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ లలితా లక్ష్మి మరియు వారి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరుయిన 30 మందికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి మరియు ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా




కాపాడుకోవాలో మరియు పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి.ఖలీల్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ నాయకులు ఎనగందుల కోటేశ్వరరావు, ఫిట్ సెక్రటరీ, ఐఎన్టియూసి యూనియన్ గోపు కుమార్, గౌతంపూర్ గ్రామ సెక్రెటరీ షర్మిళ మరియు గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

# “స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ”కార్యక్రమంలో మహిళలకు ఆరోగ్య శిబిరం



విజయనగరం ::ఎల్లో సింగం న్యూస్.

ఈరోజు శుక్రవారం 41వ డివిజన్, బ్యాండ్ వీధి లో వున్నా సచివాలయం లో “స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ”కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంనకు డివిజన్ ఇంచార్జ్ శ్రీమతి అనురాధ (బేగం ) మరియు కమిటీ సభ్యులు పాల్గొని పర్యవేక్షించడం జరిగింది.

# రామవరం యుపిహెచ్సి హాస్పిటల్లో “స్వస్త్ నారి శశక్త్ పరివార్ అభియాన్”

## డెర్మటాలజీ డాక్టర్ జి.వాణి, డాక్టర్ రాము.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క సూచనల ప్రకారం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(యు పి హెచ్ సి), రామవరంలో స్వస్త్ నారి శశక్త్ పరివార్ అభియాన్( ఎస్ ఎన్ ఎస్ పి ఎ ) అనే కార్యక్రమంను నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ జి.వాణి (డెర్మటాలజీ) వచ్చి చర్మ సంబంధ వ్యాధులను పరీక్ష చేసి , వారి నుండి వివరాలను అడిగి తేలుకొని వారికి మందులను ఇప్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రామవరం యుపిహెచ్ఎస్ డాక్టర్ ఇ.రాము మరియు హాస్పిటల్ స్టాఫ్ నర్స్ లు శంకరమ్మ, రాజేశ్వరి, సూపర్వైజర్ శ్రీనివాస్, సిబ్బంది పద్మ, తార, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# జల్ సంచయ్ జన్ భాగీదారీలో జిల్లా కు ప్రత్యేక గుర్తింపు

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : దేశవ్యాప్తంగా వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలవడం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు ప్రత్యేక గుర్తింపు రావడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న “జల్ సంచయ్ జన్ భాగీదారీ – 1.0” కార్యక్రమం కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందడం, రూ.25 లక్షల నగదు బహుమతి లభించడం గర్వించదగిన విషయం అని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలో 32000 నిర్మాణాలు చేపట్టి,29103 నీటి సంరక్షణ పనులు పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు.ఇంకుడు గుంతలు, నీటికుంటలు, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, ఊట చెరువులు వంటి వర్షపు నీటి సంరక్షణ పనులు కేవలం గ్రామీణ ప్రాంతాలనే కాకుండా పట్టణ ప్రాంతాలకు కూడా ఉపయుక్తం అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పనులు, పంట నీటి కుంటలు వంటి కార్యక్రమాల్లో కూడా వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చిన ఫలితమే ఈ గుర్తింపు అని ఆయన వివరించారు.జిల్లా ప్రజల సహకారం, స్థానిక సంస్థల భాగస్వామ్యం, గ్రామీణ అభివృద్ధి సంస్థల కృషి వలన ఈ విజయాన్ని సాధించగలిగామని కలెక్టర్ అభినందించారు. నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల నిల్వ పెంపు, పంటల ఉత్పాదకతలో స్థిరత్వం సాధించడంలో ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు.భవిష్యత్తులో మరింత విస్తృతంగా వర్షపు నీటి సంరక్షణ పనులను కొనసాగించి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీటి వనరుల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలిచేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ సందర్భంగా తెలిపారు.

# చెంగాళమ్మ కు కోళ్లమిట్ట నుండి సారె సమర్పించిన భక్తులు







సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం

సూళ్లూరుపేట లో వెలసి ఉన్న శక్తి స్వరూపిణి గా పూజలు అందుకుంటున్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం లో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా జరిగే సారె సాంప్రదాయాన్ని అంగరంగ వైభవముగా నిర్వహించారు , పట్టణం లోని కోళ్లమిట్ట ,రాఘవయ్య పేట ,రాజీవ్ నగర్,ఇసుకమిట్ట మరియు రైల్వే గేటు,హనుమాన్ వీధి ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మణ్ణికి సారెను సమర్పించడం జరిగింది, ముందుగా చెంగాళమ్మ చెట్టు ఆలయం వద్ద ఆలయ సహాయక కమీషనర్ ప్రసన్న లక్ష్మి చేతులు మీదుగా పూజలు చేసి అక్కడ నుండి గంగమిట్ట వద్దకూడా సారె కు పూజలు చేశారు ,ఈ పూజలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్ పాల్గొని సారె తో పాటు ఆలయం వద్దకు చేరుకొని చెంగాళమ్మ కు భక్తులు స్వయంగా సారెను సమర్పించడం జరిగింది .పసుపు,కుంకుమ,గాజులు తో పాటు చీరలు,రవికలు,పూలు ,పండ్లు అమ్మణ్ణికి సారిగా సమర్పించి మహిళలు మొక్కులు తీర్చుకున్నారు.

# పంజాబ్ గడ్డ శ్రీ కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమంలో

## మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం రామవరం పట్టణం లోని పంజాబ్ గడ్డ ఇందిరమ్మ కాలనీ లో దెవి నవరాత్రులలో భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను కులమతాలకతీతంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అభినందించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో బస్తీ మహిళా సోదరీమణులు సోదరులు అమ్మవారు దర్శించుకుని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేసిన భక్తులకి ఆలయం కమిటీ వారు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు సిపిఐ నాయకులు మండల రాజు, కొరిమీ సురేష్, కృష్ణ, కొత్తూరు రవి, గోపి, భద్రం, సతీష్ మహిళా సమైక్య సోదరీమణులు, యువకులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ 130వ జయంతి

## చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : కొత్తగూడెంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఘనంగా నివాళులు అర్పించారు.ఎస్పీ తో పాటు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని,భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ,పౌరుషం తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని,భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ,పౌరుషంతెలంగాణ అస్తిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు.ఇలాంటి పోరాట యోధుల ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ భాద్యతగా నడుచుకోవాలని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని,భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ,పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు.ఇలాంటి పోరాట యోధుల ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ భాద్యతగా నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఆర్ఐలు సుధాకర్,నరసింహారావు,రవి,లాల్ బాబు,కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో పనిచేసే డ్రైవర్లు నిత్యం

## తమ వాహనాల కండీషన్ ను తనిఖీ చేసుకుంటూ ఉండాలి

### పోలీసు వాహనాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ శాఖలో వినియోగిస్తున్న వాహనాలను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇట్టి వాహనాల డ్రైవర్లకు పలు సూచనలను చేశారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే క్రమంలో వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు మంచిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.విధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని,డ్రైవింగ్ చేసే సమయాల్లో పాటించే నియమ నిబంధనలను కచ్చితంగా అనుసరించాలని తెలిపారు.అకస్మాత్తుగా వాహనం ఆగిపోయినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి అట్టి ఆటంకాలను నివృత్తి చేసుకోగలిగేలా కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు.క్రమశిక్షణతో,నిబద్ధతతో పని చేసే వారికి పోలీస్ శాఖలో మంచి పేరు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ మోటారు వాహనాల అధికారి సుధాకర్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హెూమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రుద్రంపూర్ కోల్ హ్యాండిల్ ప్లాంట్లో అన్నప్రసాద కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

అమ్మవారి నవరాత్రుల సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడింది. బి.ఎం.ఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మొగలిపాక రవి ఆహ్వానం మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు.బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి.పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంలో భద్రాద్రి అసెంబ్లీ కన్వీనర్ తిమ్మిరి నరేంద్రబాబు జిల్లా కౌన్సిల్ మెంబర్ పొన్నగంటి రాజు , చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్ , చుంచుపల్లి మండల మహిళా అధ్యక్షురాలు జిల్లా స్వప్న , చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి రతన్ లాల్ పస్సి , చుంచుపల్లి మండల యువ మోర్చా అధ్యక్షులు. సోషల్ మీడియా కన్వీనర్ కోల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ నగరాన్ని గుంతల రహిత రోడ్లుగా ఉంచాలి

## విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, ఎల్లో సింగం

విజయవాడ నగరాన్ని గుంతల రహిత రోడ్లుగా ఉంచాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా గురునానక్ కాలనీ, ఎన్ ఏ సి కళ్యాణమండపం, రమేష్ హాస్పిటల్ సిగ్నల్స్, బెంజ్ సర్కిల్, వెటర్నరీ హాస్పిటల్, ఎంజీ రోడ్డు, కృష్ణలంక, వినాయకుని గుడి, కృష్ణవేణి ఘాట్, కేశఖండనశాల, హెూల్డింగ్ ఏరియా, కెనాల్ రోడ్, క్యూ లైన్ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రమేష్ హాస్పిటల్ సిగ్నల్ నుండి గురునానక కాలనీ వెళ్లే రోడ్డుని పరిశీలించి అందులో గుంతలను పెద్దగా ఉన్నాయని గమనించి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, నగరంలో రోడ్డులన్నీ గుంతల రహిత రోడ్డులుగా ఉంచాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రధాన రహదారి అంతర్గత రోడ్లో ఎక్కడా గుంతలు ఉండకూడదని అందుకు అనుకున్నాక సిబ్బందిని ప్రతిరోజు పర్యటించి పరిశీలించి ఎక్కడ గుంతలు ఉన్న వాటిని వెంటనే పూడ్చాలని, రోడ్డుపైన వర్షపు నీటి నిల్వలు ఎక్కడ ఉండరాదని, నగరంలోని మ్యాన్ హెూల్ అన్ని రోడ్లెవల్లోకి ఉండాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు దశరన్నవరాత్రుల ఉత్సవ వేడుకలలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పిస్తున్న సౌకర్యాలలో ఎటువంటి సౌకర్యం ప్రజలకు కలగకుండా ఉండేందుకు ప్రజలతోనే స్వయంగా మాట్లాడి వారికి ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ ఆరాధిస్తున్న సేవలు ఎలా ఉన్నాయి తాగునీరు అందుతుందా లేదా ఉచితంగా చెప్పులు మరియు సామాన్లు భద్రపరచు ప్రదేశం, మరుగుదొడ్డి పై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అందుకు ప్రజలు వారికి ఎటువంటి ఇబ్బంది లేదని నగరపాలక సంస్థ వారు కల్పిస్తున్న త్రాగునీరు మరుగుదొడ్లు ఉచిత చెప్పుల స్టాండ్ సౌకర్యాలు ఎటువంటి ఇబ్బందులు లేవని, చాలా బాగున్నాయి అని తెలిపారు. తదుపరి కృష్ణలంక సాయిబాబా గుడి వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాడుకనీరు సరిగ్గా వస్తుందా లేదా అని స్వయంగా చూశారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, ఆరోగ్యకరమైన వాతావరణం అన్న క్యాంటీన్లో నెలకొల్పాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయండి...

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం నియోజకవర్గంలో సాగు నీటి ప్రాజెక్టులను పూర్తిచేసి రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్ర వారం అసెంబ్లీ లాబీలో ఎమ్మెల్యే బోనె ల మాట్లాడుతూ పార్వతీపురం మన్యం పరిధిలో రెండు మేజర్ ప్రాజెక్టులు, మూ డు మైనర్ ప్రాజెక్టులు ఉన్నాయని అధి కారులు పట్టించుకోకపోవడంతో అవి శిధిల దశలో కొట్టుమిట్టాడుతున్నాయ ని పేర్కొన్నారు. ముఖ్యంగా 1976లో వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు ప్రారం భించిన జంఝావతి ప్రాజెక్టుకు కేవలం 40 కోట్లు ఖర్చు పెట్టి బాగు చేస్తే 25 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చున ని వెల్లడించారు.అలాగే పెదంకలం, కొత్త వలస ప్రాజెక్టులను పూర్తి చేస్తే పార్వతీ పురం మన్యం జిల్లా శశ్యశ్యామలం అ వుతుందని ఎమ్మెల్యే బోనెల పేర్కొన్నా రు. మొత్తం 200 కోట్లు ఖర్చు చేస్తే ప్రాజె క్టులన్నీ పూర్తి అవుతాయని తెలిపారు. జంఝావతి ప్రాజెక్టు పూర్తికి ముఖ్యమం త్రి చంద్రబాబు గతంలో హామీ ఇచ్చార ని గుర్తు చేశారు. పార్వతీపురం ప్రాంతం లో పంటలు సరిగా పండకపోవడంతో పాటు పక్కనే ఉన్న ఒడిశాలో పంటలు బాగా




పండుతుండటంతో ఈ ప్రాంత ప్ర జలు ఒడిశా వెళ్లిపోతే మంచిదనే భావ నలో ఉన్నారని ఎమ్మెల్యే బోనెల విజ య్ చంద్ర సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి సంభందించిన నివేదికను మంత్రి కి అందించినట్లు వెల్లడించారు.

# ఆరవ రోజు ఘనంగా బతుకమ్మ వేడుకలు

## దసరా సంబరాల్లో భాగంగా ఆరవ రోజు 'అలిగిన బతుకమ్మ'

## వేడుకలను ఐడిఓసి భద్రాద్రి కార్యాలయంలో





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్ .జిల్లా పరిషత్, జిల్లా సహకార శాఖ మరియు ఏడి మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణం పూలతో, రంగవల్లులతో కళకళలాడింది. సాంప్రదాయ వాతావరణంలో మహిళా ఉద్యోగులు, సిబ్బంది బతుకమ్మలను అలంకరించి సమిష్టిగా పూజలు నిర్వహించారు.ఈ వేడుకలకు ప్రత్యేక అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి హాజరై బతుకమ్మల చుట్టూ తిరుగుతూ మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందంగా ఆడిపాడారు. పండుగ సందర్భంగా మహిళా శక్తి, తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతిక ఐక్యత ప్రతిబింబించేలా కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ... "బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆడబిడ్డల గౌరవానికి ప్రతీక. పూలతో సృష్టించిన ఈ సాంప్రదాయ బతుకమ్మ మన సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తోంది. ఉద్యోగిణులు, సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను ఘనంగా జరుపుకోవడం అభినందనీయం అని అన్నారు.జడ్పీ సీఈవో నాగలక్ష్మి మాట్లాడుతూ... "బతుకమ్మ పండుగలో సాంస్కృతిక, సామాజిక ఐక్యత స్పష్టంగా కనిపిస్తుంది. ఈ తరహా వేడుకలు ఉద్యోగులు, అధికారులు మధ్య అనుబంధాన్ని పెంచుతాయి. పూలతో చేసిన ఈ బతుకమ్మలో ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు ఉన్న ప్రాధాన్యత కూడా మనకు గుర్తు చేస్తుంది అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మలతో పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు.

# గంగానమ్మ గుడి వద్ద దేవీ నవరాత్రులు

## కార్యక్రమంలో కుంకుమ పూజ

కైకలూరు ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

పదమటిపాలెం దేవినవరాత్రుల 4వ రోజు పూజలో పాల్గొన్న పాము వి.వి.రవి కుమార్,మాధవి దంపతులు నవరాత్రుల్లో భాగంగా శు క్రవారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం పడమటి పాలెం గ్రామంలోని గంగానమ్మ గుడి వద్ద దేవీ నవరాత్రులు( దసరా) కార్యక్రమంలో భాగంగా నాలుగోవ రోజు శ్రీ మహాలక్ష్మి అమ్మవారిఅవతారంలో కుంకుమ పూజ కార్యక్రమంలో పాము వీర వెంకట రవికుమార్(మాజీ సర్పంచి) మాధవి దంపతులచే వేద పండితులు ద్వాదశి అశ్విని కుమార్ పూజ చేయించారు ఈ కార్యక్రమంలొ మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు రాము కలిదిండి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నేలపాల వెంకటేశ్వరావు మాజీ పిఎసిసి చైర్మన్ చిట్టూరి బుజ్జి చిట్టూరినాంచారయ్య నవీన్ ఎండి గాలిబ్ ఫిరోజ్ ఖాన్ ఏసుబాబు పిండి తాతయ్య పాము శ్రీనివాస్ పెమ్మ బాలయోగి పరస నాగరాజువేగేసిన శ్రీనివాసరావు పాము రాంబాబు పిండి నాగరాజు



మద్దె సాయి పాము రామకృష్ణ పెమ్మ గోపి పరస దుర్గాప్రసాద్ పెమ్మ అర్జున్ రావు పెమ్మ ఈశ్వర్ హరి ముచ్చు జానీ నంగడ్డసత్యనారాయణ పరస నాగరాజు పరస సురేష్ పరసా భోగేశ్వరావు గోంద్రాల శేషయ్య ఉప్పునూతలకళ్యాణ్ పాము ఏసుబాబు పాము నాగరాజు కొండబాబు ధనరాజ్ రామాంజనేయులు శివశంకర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజు ధీరవనిత ఐలమ్మకు ఘన నివాళులు

ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

పెత్తందార్ల దౌర్జన్యాలను వ్యతిరేకిస్తూ ఎదురొడ్డి పోరాడిన ధీరవనిత చిట్యాల (చాకలి) ఐలమ్మకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఘనంగా నివాళులర్పించారు.ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, వ్యాపారవేత్త మరికల్ పోత సుధీర్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గాంధీ నాయక్ తదితర ప్రముఖులు ఆమె చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలల మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హెచ్ వెంకటేశ్వరరావు,





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి ఆదేశానుసారం జిల్లాలో ఉన్నటువంటి 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఇట్టి మీటింగ్లో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు విడుదలైన నిధులు ఆన్లైన్ క్లాసులు వంటి వాటి గురించి వివరంగా తెలియజేయడం జరిగింది ఈ యొక్క మీటింగ్ కి విద్యార్థులకు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హెచ్ వెంకటేశ్వరరావు, జిల్లా కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్తగూడెం మీటింగ్ ను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు జూనియర్ కళాశాలలో చేస్తున్నటువంటి కృషిని వారు విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 14 కళాశాలల మీటింగ్లకు విశేషమైన స్పందన రావడం జరిగింది

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ కు తిరిగి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధం

## రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

ఖమ్మం టౌన్.రాష్ట్రంలో ఇకనుంచి ఏ ఎన్నికలు వచ్చినా, ఎప్పుడు జరిగినా తమ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సుస్పష్టం చేశారు.ఢిల్లీ పార్టీలైన కాంగ్రెస్,బీజేపీలను తెలంగాణ ప్రజలు ఆదరించే ప్రశ్నే ఉత్పన్నం కాదని,ఆ పార్టీలు ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోవడం జరిగిందన్నారు.ఎంపీ రవిచంద్ర శుక్రవారం సాయంత్రం తెలంగాణ భవన్ లో ఒక మీడియా ఛానల్ తో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనే కాకుండా, జీహెచ్ఎంసీ, అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా బీఆర్ఎస్ సునాయాసంగా గెలుస్తుందన్నారు.కాంగ్రెస్ నాయకులు ఇష్టారీతిన 432 హామీలిచ్చి,వాటిలో ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని, యూరియా కోసం రైతన్నలు పడుతున్న ఇక్కట్లు మనమందరం ప్రతినిత్యం చూస్తూనే ఉన్నామన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజలకు వరప్రధాయిని అని,దీంతో బీడు భూములు సస్యశ్యామలమై 3కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.బీఆర్ఎస్ తెలంగాణ కోసమే పుట్టిందని, పార్టీ అధినేత



కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేశారని వివరించారు.కేసీఆర్ మహానేత అని,తెలంగాణ జాతిపిత అని, కాంగ్రెస్ 21నెలల పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ కు అపూర్వ విజయం చేకూర్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# ఈ వి ఎం పట్ల అప్రమత్తంగా ఉండాలి

## గోదాముల తనిఖీలో కలెక్టర్ రాంసుందర్ రెడ్డి











నెల్లిమర్ల (విజయనగరం), సెప్టెంబర్ 26

ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. షట్టర్లకు వేసిన సీళ్లను తెరిపించి, లోపల గదుల్లో ఉంచిన ఈవిఎంలను పరిశీలించారు. మొత్తం ఏడు నియోజకవర్గాల గదులను తనిఖీ చేశారు. అనంతరం సీళ్లను వేయించారు. గోదాములవద్ద భద్రతను సమీక్షించారు. సీసీ కెమెరాలు, టీవీలను పరిశీలించారు. అప్రమత్తుంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆర్డిఓ డి.కీర్తి, అగ్నిమాపక అధికారి సోమేశ్వరరావు, ఆర్ అండ్ బి ఈఈ జేమ్స్, నెల్లిమర్ల తాహసీల్దార్ శ్రీకాంత్,%ఎంస్ డప్రస్% జగన్ మున్సిపల్ కమిషనర్ జయరామ్, ఎన్నికల సూపరింటిండెంట్ భాస్కర్రావు, ఇతర రెవెన్యూ సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన

## నవజీవన్ ఆర్గనైజేషన్ సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో




సూళ్లూరుపేటఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో నవజీవన్ ఆర్గనైజేషన్ -సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సు మరియు ర్యాలీ ని సూళ్లూరుపేట లోని గవర్నమెంట్ హాస్పిటల్" నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా ప్రాజెక్ట్ మేనేజర్ అయిన కె. బాలాజి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ సి.హెచ్. రమేష్, ఇతర హాస్పిటల్ సిబ్బంది, ఓ.ఆర్.డబ్ల్యూలు, కె.మంజుల, టి. నందిని, ఎ.యన్.యమ్ జి. శ్రీ లత, పి.ఇ లు మరియు 70 మంది ప్రజలు పాల్గొనడం జరిగింది. తదుపరి హాస్పిటల్ సిబ్బంది తో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్గించడం జరిగింది. తదుపరి "పాండురంగ స్ట్రీట్" ఏరియాలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం కోసం జానపద కళాకారులు తో కలిసి ఆటలు, పాటలు మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో 75 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. వీరిలో 12 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది.

# సింగరేణి ఉద్యోగుల 34% లాభాల వాటా సోమవారం ఉద్యోగుల బ్యాంకు ఖాతాలలో జమ

## ఐ ఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

సింగరేణి కార్మికుల లాభాల వాటా 34% తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కోల్ బెల్ట్ ఏరియా మంత్రులు ఎమ్మెల్యేలు, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, నాయకులు కలిసి యాజమాన్యంతో మాట్లాడం జరిగింది,యాజమాన్యం లాభాల వాటా ఇచ్చే తేదీని ప్రకటించక పోవడంతో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోల్కత్త నుండి ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోల్కత్త నుండి హుటా హుటిన హైదరాబాద్ సి.ఎన్.ఎండి ఆఫీస్ కి వెళ్లి సింగరేణి సీ.ఎన్.ఎండి ఎన్ బలరాం నాయక్ తో మాట్లాడ%శీ% జరిగింది, ఈ నెల 29/09/2025 సోమవారం రోజున కార్మికుల ఖాతాలో వేయనున్నారని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పత్రికా ప్రకటనలో భాగంగా తెలియజేయడం జరిగింది



# పారిశుధ్య కార్మికులకు సఫాయి మిత్ర సురక్ష శిబిరం

విజయవాడ, ఎల్లో సింగం

స్వచ్ఛోత్సవ- స్వచ్ఛత హి సేవలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పారిశుధ్య కార్మికులకు సఫాయి మిత్ర సురక్ష శిబిరం పేరుతో వారికి ఆరోగ్య శిబిరాన్ని రాజీవ్ నగర్ ప్లే స్కూల్ మెటాలిటీ హాస్పిటల్, విద్యాధర పురం మెటాలిటీ హాస్పిటల్, కృష్ణలంక కొడాలి పున్నయ్య మెటర్నిటీ హాస్పిటల్ లో నిర్వహించారు. విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు. ఈ ఆరోగ్య శిబిరంలో పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండేందుకు వారికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడమే కాకుండా వారికి ఆరోగ్య భీమా, ఆభా కార్డు గురించి



అవగాహన కల్పించారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in